News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :313 | ఖమ్మం | బుధవారం డిసెంబర్ 24, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కరెన్సీపై గాంధీ చిత్రాన్ని తొలగించేందుకు బిజెపి యత్నం



న్యూ దిల్లీ: కేంద్ర మోదీ ప్రభుత్వం భారతీయ కరెన్సీ నుండి మహాత్మా గాంధీ చిత్రాన్ని తొలగించేందుకు యత్నిస్తోందని సిపిఐ(ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్ మండి పడ్డారు. ఈ అంశం పై ప్రాథమిక దశ చర్చలు ఇప్పటికే ముగిశాయని అన్నారు. మంగళవారం దిల్లీ లో మీడియాతో మాట్లాడారు. ఈ సైద్ధాంతిక ప్రాజెక్ట్ లక్ష్యం భారత గణతంత్ర సిద్ధాంతాన్ని పునర్నించడమేనని అన్నారు. గాంధీ స్థానాన్ని భర్తీ చేయడానికి వారు పాత ఆర్ష భారత సంప్రదాయాల్లో (సనాతన ధర్మం వంటివి) పాతుకుపోయిన చిహ్నాల గురించి చర్చించుకుంటున్నారని అన్నారు. ఈ చర్చలు కేవలం చిహ్నాలకే పరిమితం

వివరాలు 2లో..

## ఒడిశాలో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు



లొంగిపోయిన మావోయిస్టులతో పోలీసు అధికారులు

ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 22 మంది మావోయిస్టులు ఒడిశాలోని మల్కాన్‌గిరి జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో కీలక మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం, ఛత్తీస్‌గఢ్‌లో అభివృద్ధి పనులు కొనసాగుతుండడంతో ఈ 22 మంది లొంగిపోయినట్లు మల్కాన్‌గిరి ఎస్పీ వినోద్ పాటిల్ మంగళవారం విలేకరులకు తెలిపారు. లొంగిపోయిన వారిలో 10 మంది మహిళలు, 12 మంది పురుషులు ఉన్నారు. ఏకే47 ఒకటి, మూడు 303 రైఫిల్స్ తదితర ఆయుధాలతో పాటు 15 టిఫిన్

వివరాలు 2లో..



### ట్యాపింగ్ ఫైల్స్

# కేసీఆర్‌కు నోటీసులు?

## మాజీ మంత్రి హరీశ్‌రావునూ విచారించే యోచనలో సిట్

- విచారణకు సిద్ధమవుతున్న సిట్
- మాజీ సీఎస్ సోమేశ్, నవీన్ చంద్ విచారణ పూర్తి
- అసెంబ్లీ సమావేశాల తర్వాత మాజీ సీఎంకూ జారీ
- సజ్జనార్ బాధ్యతలు స్వీకరించాక మరింత దూకుడు

### నిఘా అవసరం ప్రభాకర్‌రావుకు ఏంటి...?

మావోయిస్టులతో సంబంధం లేని వారి ఫోన్లపై నిఘా ఉంచాల్సిన అవసరం ప్రభాకర్‌రావుకు ఎందుకొచ్చిందనే అంశంపై సిట్ ప్రధానంగా దృష్టి సారించింది. ఆ అవసరం ఎవరికుందని తేల్చడం ద్వారా కేసుకు తార్కిక ముగింపు ఇవ్వాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్‌రావు ఉద్యోగ విరమణ పొందినా ఆయన్ని కొనసాగించాల్సిన అవసరమెందుకొచ్చిందనే కోణంలో దర్యాప్తు ముమ్మరం చేసింది. ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఆయన్నే అక్కడే చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీఓఓ)గా కొనసాగించడమే కాకుండా ఉద్యోగ విరమణ పొందినప్పటికీ ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో ఇంటెలిజెన్స్ విభాగానికి ఆయన్ని ఓఎస్డీగా నియమించారు. దీని వెనక మర్మమేంటని తేల్చడం ద్వారా ఫోన్ అక్రమ ట్యాపింగ్ అంతిమ లబ్ధిదారులెవరో తేల్చొచ్చనేది సిట్ భావనగా కనిపిస్తోంది.

వివరాలు 2లో..

ప్రభుత్వం ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా.. అది నూటికి నూరుపాళ్లు విజయవంతం కావాలంటే అధికారుల సహకారం ఉండాలి. ఇప్పటికంటే పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలి. పనితీరులో మార్పు రాకపోతే.. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు. సీఎం

## అధికారుల పనితీరు మరింత మెరుగవ్వాల్సిందే



- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- సమన్వయం, సమర్థతతో తెలంగాణ రైజింగ్ విజన్ 2047 సాధ్యమే
- ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై అద్దె భవనాల్లో ఉండకూడదు
- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను సద్వినియోగం చేసుకోవాలి
- అన్ని శాఖల కార్యదర్శులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

“విజన్ అంటే కేవలం ప్రచారానికి పరిమితమనే అపోహను తిప్పికొట్టేలా, దార్శనిక పత్రంలో ఉన్న ప్రతి అంశం అమలు చేసేందుకు వెంటనే నడుం బిగించాలి. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధికి పక్కా ప్రణాళిక సిద్ధం చేయాలి. అన్ని విభాగాలు సమన్వయంతో, సమర్థంగా పనిచేస్తే.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్యాలను అలవోకగా సాధించగలం” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలో మంగళవారం వివిధ అంశాలపై నిర్వహించిన సమావేశానికి సీఎస్ కె.రామకృష్ణారావు సహా ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,

వివరాలు 2లో..

## ఏసీబీ వలలో భారీ తిమింగలం

- అధికారులకు చిక్కిన రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ కిషన్
- రిజిస్ట్రేషన్ విలువ ప్రకారమే రూ.12.72 కోట్ల ఆస్తుల గుర్తింపు
- బహిరంగ మార్కెట్‌లో రూ.వందల కోట్లుంటుందని అంచనా



తెలంగాణ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు ఖరీదైన తిమింగలం చిక్కింది. రవాణాశాఖలో పనిచేస్తూ అక్రమార్జనలో ఆరితేరిన రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ (డీటీసీ) మూడ్ కిషన్‌ను ఏసీబీ పట్టుకుంది. సికింద్రాబాద్ ఓల్డ్ బోయిన్‌పల్లి రాజరాజేశ్వరి నగర్‌లోని కిషన్ ఇంటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 11 ప్రాంతాల్లో ఏసీబీ హైదరాబాద్ రేంజ్-2 డీఎస్పీ శ్రీధర్ నేతృత్వంలోని బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించి నగదు, నగలతోపాటు అక్రమాస్తుల కీలకపత్రాలను స్వాధీనం చేసుకున్నాయి. హైదరాబాద్‌తోపాటు మహబూబ్‌నగర్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోని ఆయన బంధువులు, సన్నిహితుల ఇళ్లలో నిర్వహించిన సోదాల్లో మొత్తం రూ.12.72 కోట్ల విలువైన స్థిర, చరాస్తులు లభ్యమయ్యాయి. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రూ.వందల కోట్లు ఉంటుందని అంచనా. తెలంగాణ ఏసీబీ చరిత్రలో ఇంత భారీ మొత్తంలో అక్రమాస్తులు బహిర్గతం కావడం ఇదే తొలిసారి. ఆ మధ్య నీటిపారుదలశాఖ ఇంజినీర్ల అక్రమాస్తులను ఏసీబీ గుర్తించినా, వాటన్నిటి కంటే కిషన్ ఆస్తిపాస్తులే అధికమని అంచనా. మంగళవారం సోదాలు

వివరాలు 2లో..

## రష్యా క్షిపణుల వర్షం.. ముగ్గురి మృతి

కీవ్: ఉక్రెయిన్‌పై దాడుల్ని రష్యా మరింత ముమ్మరం చేసింది. మంగళవారం తెల్లవారుజామున 650 డ్రోన్‌లను, దాదాపు 40 క్షిపణులను ఉక్రెయిన్‌పై ప్రయోగించింది. ఈ దాడిలో నాలుగేళ్ల బాలునితో సహా ముగ్గురు మరణించారు. ఉక్రెయిన్‌లోని 13 ప్రాంతాల్లో జనావాసాలు, విద్యుత్ గ్రిడ్‌లపై ఈ దాడి జరిగింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అతిశీతల వాతావరణం నెలకొన్న ఉక్రెయిన్‌లో ప్రజలు చలికి గజగజలాడారని దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీ వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్


వివరాలు 2లో..



### అలా చేస్తే ఏపీలో ఏం జరిగిందో

## అందరూ చూశారు

### నోటీసుల ప్రచారంపై హరీశ్ రావు



- రాజకీయ కక్షతో ఇబ్బంది పెడితే ఏపీలో ఏం జరిగిందో చూశారని వ్యాఖ్య
- ఇక్కడ కూడా అదే జరుగుతుందన్న హరీశ్ రావు
- సీఎం కోసం అధికారులు అతి చేస్తే మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిక

వివరాలు 2లో..

### ప్రత్యర్థులపై కేసులు వేసే పనిలో

## రేవంత్ బిజీగా ఉన్నారు

- ప్రజలకు ఉపయోగపడే పనులు రేవంత్ చేయడం లేదన్న కేటీఆర్
- మీడియాకు లీకులిస్తూ ప్రజలు దృష్టిని మళ్లిస్తున్నారని విమర్శ
- సాగునీటిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మండిపాటు

వివరాలు 2లో..



## ‘బాహుబలి’తో మరో రికార్డు దిశగా ఇస్రో

- బాహుబలి ఎల్వీఎం-3తో 6,400 కిలోల అమెరికా ‘బ్లూబర్డ్’ ఉపగ్రహ ప్రయోగం
- భారత గడ్డపై నుంచి ఇంత భారీ ఉపగ్రహం ఇదే తొలిసారి
- అమెరికా ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్‌తో వాణిజ్య ఒప్పందం
- 4,400 కిలోల పాత రికార్డు బ్రేక్‌కు సిద్ధం
- ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాల్లో మరో చారిత్రక మైలురాయి



వాణిజ్య అంతరిక్ష ప్రయోగాల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో కీలక మైలురాయికి చేరువైంది. తన శక్తివంతమైన ఎల్వీఎం-3 (బాహుబలి) రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన కొత్తతరం కమ్యూనికేషన్ ఉపగ్రహం ‘బ్లూబర్డ్ బ్లాక్-2’ను కక్ష్యలోకి చేర్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని

వివరాలు 2లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసు..?

- మొదటి పేజీ తరువాయి

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీస్ జారీ చేయాలని ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అలాగే మాజీ మంత్రి హరీశ్‌రావునూ విచారించే యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. కేసు దర్యాప్తునకు లాజికల్ కంక్లూజన్(తార్కిక ముగింపు) ఇవ్వాలంటే వీరిద్దరినీ విచారించాల్సిన అవసరముందని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే త్వరలో వీరిద్దరికీ సమన్లు జారీ చేసి విచారించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. శాసనసభ సమావేశాల అనంతరం సమన్లు జారీ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. విశ్వసనీయ సమాచారం మేరకు... ఈ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావును ఎంత విచారించినా ఫోన్ అక్రమ ట్యాపింగ్ ఎందుకు చేయాల్సి వచ్చిందనే ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతోనే తాను ట్యాపింగ్‌కు ఆదేశాలిచ్చానని చెబుతున్నారు. ఉన్నతాధికారులు మాత్రం తాము అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని ఇప్పటికే సిట్‌కు వాంగ్మూలాలు ఇచ్చారు.

అలాగే స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ)లో ట్యాప్ చేసిన ఫోన్ నంబర్లు సరైనవేనా... అని తరచూ సమీక్షించాల్సిన రివ్యూ కమిటీ సభ్యులూ ప్రభాకర్‌రావునే వేలెత్తి చూపించారు. తాము సమీక్ష చేసిన ప్రతిసారి దాదాపు 4-5 వేల ఫోన్ నంబర్ల జాబితాను ప్రభాకర్‌రావు తీసుకొచ్చేవారని.. అవి మావోయిస్టుల కదలికలపై నిఘా ఉంచేందుకు సంబంధించిన వారివేనా అని తనిఖీ చేసే యంత్రాంగం తమకు అందుబాటులో లేదని దర్యాప్తు అధికారులకు వాంగ్మూలమిచ్చారు. ఎస్ఐబీకి ఉన్న ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకొని ప్రభాకర్‌రావు చెప్పిన విషయాలనే తాము నమ్మినట్లు వెల్లడించారు. ఇలాంటి పరిస్థితుల్లో మావోయిస్టుల ముసుగులో న్యాయమూర్తులు, జర్నలిస్టులు, రాజకీయ నేతల ఫోన్ నంబర్లను ఎందుకు ట్యాప్ చేయాల్సి వచ్చిందనే ప్రశ్నలకు ప్రభాకర్‌రావు నుంచి సరైన సమాధానాలు రాకపోవడాన్ని సిట్ తప్పు పడుతోంది. ప్రభాకర్‌రావు ఇంతగా రాజకీయ నిఘా ఉంచడం భారాసకు లబ్ధి చేకూర్చేందుకే అని సిట్ భావిస్తున్న క్రమంలోనే తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**పునర్నియామకం నోట్‌ఫైల్స్‌లో కీలకాధారాలు..!**

ఉద్యోగ విరమణ అనంతరం ప్రభాకర్‌రావు కొనసాగింపు ప్రక్రియపై కూపీ లాగడంలో సిట్ నిమగ్నమైంది. ఇదే విషయమై ఇంటెలిజెన్స్ అప్పటి చీఫ్ అనిల్‌కుమార్, అప్పటి డీజీపీ మహేందర్‌రెడ్డితోపాటు కేసీఆర్‌కు అప్పట్లో ఓఎస్డీగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డి నుంచి వాంగ్మూలాలు నమోదు చేసింది. మరోవైపు ప్రభాకర్‌రావు పునర్నియామక ప్రక్రియకు సంబంధించిన నోట్‌ఫైల్స్‌లో కీలకాధారాల్ని సేకరించినట్లు తెలుస్తోంది. అవసరమైతే రాజశేఖర్‌రెడ్డిని మరోసారి విచారించే అవకాశం కనిపిస్తోంది. పునర్నియామక ప్రక్రియ వెనకున్న ఉద్దేశం ఆధారంగానే ఇప్పుడు సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈనేపథ్యంలోనే కేసీఆర్‌కు నోటీసు ఇచ్చే యోచనతో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కేసులో రెండో నిందితుడు ప్రణీత్‌రావుకు, ఆరో నిందితుడు శ్రవణ్‌రావుకు మధ్య హరీశ్‌రావు సమావేశం ఏర్పాటు చేసినట్లు సిట్ దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. దానికి సంబంధించి హరీశ్‌రావును విచారించనున్నట్లు తెలుస్తోంది.

# అధికారుల పనితీరు మరింత మెరుగవ్వాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

సీఎంవో అధికారులు, అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేశారు. "ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ వంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ అంటూ లేకపోవడంతో కొన్ని సమస్యలొచ్చాయి. అందుకే ముఖ్యమైన విభాగాల్లో విధానాలు తెచ్చాం. రాష్ట్రానికి పాలసీలతో పాటు భవిష్యత్ ప్రణాళిక ఉండాలని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేసుకున్నాం. ఇకపై ప్రతి నెలా కార్యదర్శుల పనితీరుపై సమీక్ష ఉంటుంది. కార్యదర్శులందరూ తమ పనితీరు, శాఖల పురోగతిపై సీఎస్‌కు ప్రతి నెలా నివేదిక సమర్పించాలి. మూడు నెలలకు ఒకసారి స్వయంగా నేను సమీక్ష నిర్వహిస్తా. ఐఏఎస్ అధికారులు పది రోజులకోసారి క్షేత్రస్థాయికి వెళ్లాలి. నెలలో కనీసం మూడుసార్లు తమ శాఖ పరిధిలో ఏం జరుగుతుందో క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించాలి. అన్ని విభాగాల ఉన్నతాధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి. శాఖల మధ్య, అధికారుల మధ్య సమన్వయం లేకపోతే.. ఆశించిన ఫలితాలు రావు. అభివృద్ధి విషయంలో శాఖల మధ్య సమన్వయానికి ఒక వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్రంలో ప్రభుత్వ విభాగాలు, శాఖల్లో రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన దాదాపు 10 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఉద్యోగులకు సంబంధించిన పూర్తి వివరాలు జనవరి 26లోగా సీఎస్‌కు అందించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్ వంటివి అందుతున్నాయో.. లేదో సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలి. ఉద్యోగాల డేటా విషయంలో పూర్తి బాధ్యత అధికారులదే.

**ఖాళీ స్థలాల్లో నూతన ప్రభుత్వ భవనాలు**

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై అద్దె భవనాల్లో ఉండకూడదు. జనవరి 26 లోపు అద్దె భవనాలను ఖాళీ చేసి.. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి మారాలి. ఖాళీ లేకపోతే.. అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించి సొంత భవనాల నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలి. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలి. రాష్ట్రంలోని 113 మున్సిపల్ ఆఫీసులు ఎక్కడెక్కడ అద్దె భవనాల్లో ఉన్నాయో గుర్తించి నివేదిక అందించాలి. ఇతర విభాగాలు, శాఖలకు చెందిన భవనాలుంటే వాటిని వినియోగించుకోవాలి. లేదంటే ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి వెంటనే నిర్మాణాలకు అంచనాలు రూపొందించాలి. అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ హాస్టళ్లు, అంగన్‌వాడీలు.. అన్నింటికీ సొంత భవనాలు ఉండేలా వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలి. అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుంది.

**కాగితాలు, ఫైళ్లు పట్టుకొని తిరిగే పరిస్థితి ఉండొద్దు**

కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల(సీఎస్ఎస్) నుంచి వచ్చే నిధులను అన్ని శాఖలు సద్వినియోగం చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు వాటాగా చెల్లిస్తే.. కేంద్రం దాదాపు 60 శాతం ఇస్తుంది. ఈ పథకాలతో రూ.3 వేల కోట్లు తెచ్చుకునే వీలుంది. అందుకు అనుగుణంగా అన్ని శాఖలు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి. కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సంప్రదింపులు జరపాలి. సీఎస్ఎస్ నుంచి వచ్చే నిధులకు అవసరమైన రాష్ట్ర వాటాను ఎప్పటికప్పుడు విడుదల చేయాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులు, వివిధ విభాగాలకు సంబంధించి కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న అంశాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాలి. వాటి పురోగతిని ప్రతి వారం సమీక్షించుకోవాలి. అన్ని ప్రభుత్వ శాఖలు జనవరి 31లోగా 'ఈ-ఫైలింగ్' సిస్టమ్ అమలు చేయాలి. కాగితాలు, ఫైళ్లు పట్టుకొని తిరిగే పరిస్థితి ఉండకుండా అన్నీ ఆన్‌లైన్‌లోనే జరగాలి. అన్ని విభాగాలు తమ శాఖ పరిధిలోని కార్యక్రమాల అమలుకు సంబంధించి డాష్ బోర్డు సిద్ధం చేయాలి. సీఎస్, సీఎంవో డాష్ బోర్డులకు అనుసంధానం చేయాలి. దీంతో అన్ని శాఖల పర్యవేక్షణ సులభతరం అవుతుంది.

**కార్పొరేట్ తరహాలో సర్కారు పాఠశాలల అభివృద్ధి**

రాష్ట్రానికి వెల్లువలా వచ్చిన పెట్టుబడులు ఎంత మేరకు గ్రౌండింగ్ అయ్యాయి.. వాటి పురోగతి ఏమిటనే విషయాన్ని ప్రతి నెలా సమీక్షించుకోవాలి. పరిశ్రమల కోసం భూసేకరణ, భూ కేటాయింపులకు అవసరమైన మేరకు ప్రత్యేకంగా అధికారులను నియమించాలి. కోర్ అర్బన్ ఏరియాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి. కార్పొరేట్ తరహాలో సర్కారు స్కూళ్లలో నమోదు శాతం పెంచేందుకు రవాణా సదుపాయం, బ్రేక్ ఫాస్ట్ వంటివి అమలు దిశగా ప్రణాళికలుండాలి. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోని టీచింగ్ హాస్పిటళ్లు అద్భుతమైన వైద్యసేవలందించేలా తీర్చిదిద్దాలి. నిమ్స్ తరహాలో సనత్‌నగర్, కొత్తపేట, అల్వాల్ టిమ్స్, వరంగల్ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలి. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా ఉస్మానియా కొత్త ఆసుపత్రిని అన్ని వసతులతో తీర్చిదిద్దాలి. మెడికల్ కాలేజీ హాస్పిటళ్లను కూడా ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్‌తో అనుసంధానం చేయాలి. అక్కడ సేవలందించే వైద్యులకు, సిబ్బందికి కూడా సర్టిఫికెట్లు.. సర్జరీలు, ప్రత్యేక సేవలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# 'బాహుబలి'తో మరో రికార్డు దిశగా ఇస్రో

- మొదటి పేజీ తరువాయి

సతీశ్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్ వేదికగా ఈరోజు ఉదయం 8.54 గంటలకు ఈ ప్రయోగం జరగనుంది. దీనికి సంబంధించిన 24 గంటల కౌంట్‌డౌన్ ఇప్పటికే ప్రారంభమై నిరంతరాయంగా కొనసాగుతోంది.

ఈ ప్రయోగంలో 6,400 కిలోల బరువున్న బ్లూబర్డ్ ఉపగ్రహాన్ని ఎల్వీఎం-3-ఎం6 రాకెట్ మోసుకెళ్లనుంది. ప్రయోగం జరిగిన 15.07 నిమిషాల్లో రాకెట్ మూడు దశలు పూర్తిచేసి, ఉపగ్రహాన్ని లో ఎర్త్ ఆర్బిట్ (లియో)లోకి విజయవంతంగా ప్రవేశపెట్టనుంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ సంస్థతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా ఈ ప్రయోగం చేపడుతున్నారు. భారత భూభాగం నుంచి ఇంతటి భారీ ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇప్పటివరకు ఇస్రో సాధించిన 4,400 కిలోల పేలోడ్ ప్రయోగ రికార్డు ఈ ప్రయోగంతో బ్రేక్ కానుంది. బాహుబలిగా పేరుగాంచిన ఎల్వీఎం-3 రాకెట్ 43.5 మీటర్ల ఎత్తు, 640 టన్నుల బరువుతో అత్యంత విశ్వసనీయ రాకెట్‌గా గుర్తింపు పొందింది. ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-3 సహా ఇప్పటివరకు చేపట్టిన ఎనిమిది ప్రయోగాలు విజయవంతమయ్యాయి. కాగా, ఎల్వీఎం-3 ద్వారా చేపడుతున్న మూడో వాణిజ్య ప్రయోగమిది. గతంలో వన్‌వెబ్ సంస్థకు చెందిన రెండు వాణిజ్య ఉపగ్రహాలను ఈ రాకెట్ కక్ష్యలోకి చేర్చింది. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్) ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మిషన్ భారత అంతరిక్ష రంగానికి గర్వకారణంగా నిలవనుంది. భారీ అమెరికన్ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని భారత రాకెట్ మోసుకెళ్తుండటంతో ప్రపంచవ్యాప్తంగా అంతరిక్ష రంగం చూపంతా ఇప్పుడు ఇస్రోపైనే కేంద్రీకృతమైంది.

# ఏసీబీ వలలో భారీ తిమింగలం

- మొదటి పేజీ తరువాయి

ముగిసిన అనంతరం ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో కిషన్‌ను అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

**బంధువు ఇంట్లో పత్రాలు.. పాట్ మార్కెట్‌లో ఆభరణాలు**

సోదాల సందర్భంగా నాటకీయ పరిణామాలు చోటుచేసుకు న్నాయి. ఏసీబీ అధికారులు మంగళవారం ఉదయమే బోయిన్‌పల్లిలోని కిషన్ ఇంటి తలుపు తట్టారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఆ సమయంలో కిషన్ కొంతసేపు స్నానాల గదిలోనే ఉండిపోయారు. ఆయన బయటికి వచ్చాక సోదాలు ప్రారంభించగా.. ఆస్తుల పత్రాలేవీ లభ్యం కాకపోవడంతో ఏసీబీ అధికారులకు అనుమానమొచ్చి లోతుగా ఆరా తీశారు. కిషన్ సెల్‌ఫోన్‌లో బంగారు ఆభరణాలకు సంబంధించిన ఓ పత్రం లభ్యమైంది. అది సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లోని ఓ దుకాణానిది కావడంతో విచారించారు. కిషన్ ముందు రోజే బంగారు ఆభరణాల్ని తన దుకాణానికి తెచ్చి అప్పగించారని ఆ వ్యాపారి చెప్పడంతో ఏసీబీ అధికారులు వాటిని తెప్పించారు. అలాగే ముందు రోజు రాత్రే ఓ బంధువు ఇంటికి వెళ్లి ఆస్తుల పత్రాలను అప్పగించినట్లు విచారణలో తేలడంతో వాటినీ తెప్పించి స్వాధీనం చేసుకున్నారు.

**ఆది నుంచే అక్రమాలు..**

1994లో అసిస్టెంట్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా రవాణాశాఖలో అడుగుపెట్టిన కిషన్‌పై ఆదినుంచీ ఆరోపణలున్నాయి. బోధన్‌లో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. అక్కడే మద్నూర్‌లో చెక్‌పోస్ట్ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. నిజామాబాద్‌లోనూ ఎంవీఐగా పనిచేశారు. తాజా సోదాల్లో నిజామాబాద్‌లోనూ అక్రమాస్తులు బహిర్గతం కావడంతో తొలినాళ్లలోనే వాటిని కూడబెట్టినట్లు బహిర్గతమైంది. అనంతరం మేడ్చల్, మెహిదీపట్నం ఆర్టీవోగా పనిచేసి పదోన్నతి పొందిన కిషన్.. ఏడాది కిందటే మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్‌గా వెళ్లారు.

**ఏసీబీ గుర్తించిన కిషన్ ఆస్తుల చిట్టా..**

నిజామాబాద్‌లోని ఒక ప్రముఖ లగ్జరీ హోటల్‌లో 50 శాతం వాటా.

నిజామాబాద్‌లో ప్రముఖ ఫర్నిచర్ దుకాణం నడుస్తున్న 3 వేల చ.గ. స్థలం కిషన్‌దే.

నిజామాబాద్‌లోని అశోకా టౌన్‌షిప్‌లో 2 ఫ్లాట్లు.

సంగారెడ్డి జిల్లా నిజాంపేట రెవెన్యూ పరిధిలో 31 ఎకరాల వ్యవసాయ భూమి. నిజాంపేట మండలంలో 4 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో పాలీహౌస్.

నిజామాబాద్ కార్పొరేషన్ పరిధిలో 10 ఎకరాల వాణిజ్యస్థలం.

రూ.1.37 కోట్ల బ్యాంకు బ్యాలెన్స్.

కిలో బంగారు ఆభరణాలు.

హోండా సిటీ కారు.. ఇన్నోవా క్రిస్టా కారు.

# రష్యా క్షిపణుల వర్షం.. ముగ్గురి మృతి

- మొదటి పేజీ తరువాయి

రష్యాల మధ్య శాంతి ఒప్పందం కోసం అమెరికా చేసిన ప్రతిపాదనలకు సానుకూల స్పందన లభించింది. ఈ ప్రతిపాదనలు తమ డిమాండ్లను చాలా వరకూ పూర్తిచేసేలా ఉన్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ పేర్కొన్నారు. శాంతి చర్చల్లో ఇరు పక్షాలకూ కోరినవన్నీ లభించే అవకాశం లేదని ఆయన అన్నారు. ప్రస్తుతం పరిస్థితులు మొత్తం మీద సానుకూలంగా ఉన్నాయని ఉక్రెయిన్ నేత అమెరికా ఆధ్వర్యంలో జరిగిన శాంతి చర్చలపై వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్, యూరోపియన్ యూనియన్‌లతో తాము నిర్వహించిన చర్చలు నిర్మాణాత్మకంగా సాగాయని అమెరికా రాయబారి స్టీవ్ విట్కాఫ్ వెల్లడించారు.

# కరెన్సీపై గాంధీ చిత్రాన్ని తొలగించేందుకు బిజెపి యత్నం

- మొదటి పేజీ తరువాయి

కాదని, మహాత్మా గాంధీ వారసత్వాన్ని ప్రజా జీవితం నుండి ఉద్దేశపూర్వకంగా తొలగించేందుకు చేపడుతున్న విస్తృత ప్రయత్నంలో భాగమని హెచ్చరించారు. భారతీయ కరెన్సీ పై గాంధీ చిత్రాన్ని తొలగింపు చర్చలను దేశ ప్రాజస్వామ్య, రాజ్యాంగ విలువలను పునర్నిర్వచించడానికి చేపడుతున్న చర్యల్లో భాగంగా చూడాలని అన్నారు. ఉపాధి హామీ చట్టం స్థానంలో విబి గ్రామ్ జి బిల్లును ప్రవేశపెట్టడం ద్వారా బిజెపి ప్రభుత్వం గాంధీ ని మరోసారి హత్య చేసిందని సిపిఐ(ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్ మండిపడ్డారు. 1948 లో మహాత్మా గాంధీ భౌతికంగా హత్యకు గురైనప్పటికీ, ప్రస్తుత మోదీ ప్రభుత్వం శాసన సంబంధిత చర్యలు, చిహ్నాల మార్పుల ద్వారా సమానత్వం, న్యాయం, అహింస అనే ఆయన సిద్ధాంతాలను కూల్చివేసేందుకు యత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను, జాతీయ చిహ్నాలను తుడిచిపెట్టేందుకు చేపడుతున్న చర్యలతో భారతదేశ రాజ్యాంగ వ్యవస్థ పై చాలా విస్తృత మైన దాడి వుండవచ్చని హెచ్చరించారు. ఇటువంటి చర్యలు గణతంత్రం నిర్మితమైన నైతిక, సైద్ధాంతిక పునాదులను బలహీనపరుస్తాయని అన్నారు. జానాభాలో ప్రధాన వర్గం, ముఖ్యంగా పేదలు, అణగారిన వర్గాలను దూరం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# ఒడిశాలో 22 మంది మావోయిస్టుల లొంగుబాటు

- మొదటి పేజీ తరువాయి

బాంబులు, కరెంటు తీగలను మావోయిస్టులు పోలీసులకు అప్పగించారు. ప్రభుత్వం తరఫున వీరికి అన్ని విధాలుగా సహాయం చేస్తామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. ఈ మేరకు మావోయిస్టులకు మొత్తం రూ.1.84 కోట్ల ఆర్థిక సహాయం అందించారు. దీంతోపాటు ఒక్కొక్కరికి రూ.25 వేలు చొప్పున సహాయం అందజేశారు.


# అలా చేస్తే ఏపీలో ఏం జరిగిందో అందరూ చూశారు

రాజకీయ కక్షతో ఇబ్బంది పెడితే ఆంధ్రప్రదేశ్‌లో ఏం జరిగిందో అందరూ చూశారని, తమను కావాలని ఇబ్బంది పెడితే ఇక్కడ తెలంగాణలో కూడా అదే జరుగుతుందని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తనతో పాటు పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు అసెంబ్లీ సమావేశాల తర్వాత నోటీసులు ఇస్తారని జరుగుతున్న ప్రచారంపై ఆయన స్పందించారు.ప్రజల కోసం, తెలంగాణ కోసం పోరాడుతున్న తమకు కేసులు కొత్తేమీ కాదని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే 3వ తేదీ సాయంత్రం నోటీసు ఇవ్వాలని చెప్పారని తెలిసిందని పేర్కొన్నారు. కొందరు అధికారులు పోస్టింగుల కోసం అక్రమ కేసులు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోసం అధికారులు అతి చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# టీటీడీ మాజీ ఛైర్మన్ డీకే ఆదికేశవులు కుమారుడు, కుమార్తె అరెస్ట్..

**హత్య ఆరోపణలతో ఇద్దర్ని అరెస్ట్ చేసిన సీబీఐ అధికారులు**

**2019 లో రియల్ వ్యాపారి రఘునాథ్ అనుమానాస్పద మరణం**



**బెంగుళూరు, డిసెంబర్ 23:** టీటీడీ మాజీ ఛైర్మన్ డీకే ఆదికేశవులు నాయుడు తనయుడు శ్రీనివాస్, కుమార్తె కల్పజ రియల్ ఎస్టేట్ వ్యాపారి రఘునాథ్ అనుమానాస్పద మృతి కేసులో సీబీఐ అరెస్టు అయ్యారు. ఆత్మహత్యగా చిత్రీకరించిన ఈ కేసులో నకిలీ స్టాంపులతో ఆస్తి రాయించుకున్నారనే ఆరోపణలున్నాయి. అప్పటి పోలీసు అధికారి మోహన్ కూడా అరెస్టు కావడం కలకలం రేపింది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. టీటీడీ మాజీ ఛైర్మన్, మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు నాయుడు కుమారుడు డీఏ శ్రీనివాస్, కుమార్తె కల్పజ చిక్కుల్లో పడ్డారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి రఘునాథ్ అనుమానాస్పద మృతి కేసులో వీరిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. వీరిద్దరితో పాటుగా అప్పటి డీఎస్పీ మోహన్‌ను కూడా సీబీఐ అధికారులు అరెస్టు చేశారు. 2019 మేలో బెంగళూరు లోని వైట్ ఫీల్డ్ ప్రాంతంలో ఉన్న గెస్ట్‌హౌస్‌లో రఘునాథ్ ఉరి వేసుకున్న స్థితిలో కనిపించారు. అయితే తన భర్తను కిడ్నాప్ చేసి హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించారని రఘునాథ్ భార్య మంజు బెంగళూరు హెచ్ఏఎల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో ఆదికేశవులు నాయుడు కుమారుడు శ్రీనివాస్‌తో పాటు దామోదర్, రామచంద్రయ్య, ప్రతాప్ అనే వ్యక్తుల పేర్లను ఆమె పేర్కొన్నారు. ఈ కేసులో నకిలీ స్టాంప్ పేపర్లను ఉపయోగించి రఘునాథ్ ఆస్తిని రాయించుకున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. చనిపోయిన రఘునాథ్ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో భూముల వ్యాపారం చేసేవారు. అప్పట్లో ఈ కేసును అప్పటి ఇన్‌స్పెక్టర్ మోహన్ దర్యాప్తు చేసి, రఘునాథ్ ది ఆత్మహత్యే అని కోర్టుకు బీ-రిపోర్ట్ సమర్పించారు. ఆ వెంటనే రఘునాథ్ భార్య మంజుల హైకోర్టును ఆశ్రయించారు, అక్కడ వాదనలు జరిగాయి. అయితే హైకోర్టు కేసు దర్యాప్తు కోసం సిట్ ను ఏర్పాటు చేసింది. సిట్ కూడా ఆత్మహత్య అంటూ నివేదిక ఇవ్వడంతో, మంజుల మరోసారి హైకోర్టు ధర్మాసనాన్ని ఆశ్రయించగా రఘునాథ్ మృతి పై సీబీఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం సీబీఐ చెన్నై విభాగం ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. ఈ దర్యాప్తులో భాగంగానే, ప్రస్తుతం డీఎస్పీగా ఉన్న మోహన్ తో పాటు ఆదికేశవులు నాయుడు కుమారుడు శ్రీనివాస్, కుమార్తె కల్పజలను సీబీఐ అధికారులు అరెస్టు చేశారని సమాచారం. ఇదిలా ఉంటే ఈ కేసులో అరెస్టైన అప్పటి ఇన్స్‌పెక్టర్, ప్రస్తుత డీఎస్పీ మోహన్ రఘునాథ్ కేసును తప్పుదోవ పట్టించారనే ఆరోపణలు వచ్చాయట. అరెస్ట్ చేసిన ముగ్గుర్ని కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడంతో హరప్పన అగ్రహార లోని సెంట్రల్ జైలుకు తరలించారు. డీకే ఆదికేశవులు నాయుడు కుమారుడు శ్రీనివాస్ ఎక్కువగా బెంగళూరు లోనే ఉంటున్నారు.. ఆయన రియల్ ఎస్టేట్ సహా పలు వ్యాపారాలు చేస్తున్నారు. అయితే సీబీఐ అరెస్ట్ చేడయంతో ఒక్కసారిగా కలకలం రేగింది.

# మల్లారం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన కటికి. కిరణ్ కుమార్

- సర్పంచ్ కిరణ్ కి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు
- మల్లారం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా సర్పంచ్ కటికి. కిరణ్ కుమార్



**తల్లాడ/డిసెంబర్22 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**తల్లాడ మండలం మల్లారం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా కటికీ కిరణ్ కుమార్ ఉపసర్పంచ్ గా ధారవత్. యశోద మరియు వార్డు సభ్యులను గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్. సిద్దిమియా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ ఎర్రి. నరసింహా రావు, క్రిష్ణ రావు, బూక్య.అంజయ్య, తోట.మురళి, దాసరి.శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ మెడి సీతారాములు, జోనబోయిన. వెంకన్న,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అయినాల.రామలింగేశ్వర రావు, సిపిఐ ఎమ్మెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు ధరవాత్ శ్రీనివాస రావు, తోట.కృష్ణయ్య, కటికీ. శ్రీరామ్, దుగ్గిదేవర.రవీంద్ర,తదితరులు పాల్గొన్నారు.

# యేసు చేయుచున్నాడు పరిచర్యలు, ధర్మసాగర్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

- పాస్టర్ బొడ్డు చిన్న ప్రభుదాస్







**సి కె న్యూస్ డిసెంబర్ 23 మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**పాస్టర్ బొడ్డు చిన్న ప్రభుదాస్ ఆధ్వర్యంలో సుస్మిత గార్డెన్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఏర్పాటు చేశాడు.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ధర్మసాగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా, డాక్టర్ అజయ్ కుమార్ హాజరైనారు.డాక్టర్ అజయ్ క్రైస్తవ దైవ భక్తులతో మాట్లాడుతూ మానవాళి మనుగడకు ఒక రక్షకుడు అవసరం ఆ రక్షకుడే బాల యేసు తన జన్మతో మానవుల చీకట్లు తొలగించి వెలుతురును మనకు అందించాడు మన జీవితంలో ఎన్నో పనులు చేస్తాం,అలసిపోతాం, నిరుత్సాహపడతాం, ఆ రక్షకుణ్ణి నమ్ముకో నీ కష్టాలు,కన్నీళ్లు అంతమవుతాయి.మన క్రైస్తవ ప్రతి ఇంట్లో ఒక బైబిల్ ఉండాలి, ఆ బైబులే ఆ రక్షకుడు మనతో ఉంటాడు,నాకు కూడా నా జీవితంలో ఎన్నో కష్టనష్టాలు వచ్చాయి, కానీ నేను బైబిల్ నమ్మాను, నన్ను గొప్ప వాడిని చేశాడు.ఒక డాక్టర్ గా పదిమందికి తెలిసేటట్లు తీర్చిదిద్దినాడు ,అంటే దానికి మూలం మన బాల యేసు రక్షకుడు, తనను నేను నమ్మినాను నా జీవితంలో అద్భుతాలు చూసాను, నన్ను తన బిడ్డగా ఎంచుకొనినాడు నన్ను డాక్టర్ను చేశాడు, దేవుని యందు, భయభక్తులు కలవారు ధన్యులు ,వారిది పరలోక రాజ్యం, అనే వాక్యం ఉన్నది . నేను నమ్మకమును నా నమ్మకము ఉంచాను, నన్ను గొప్పవాడిని చేశాడు ,మీరు నమ్మండి ఆ బాల యేసు రక్షణ మీ కుటుంబానికి ఉంటుంది ,ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న జరుగు ఈ పండగ ఎంతో ఉత్తమమైనది ,అందరి కుటుంబాల్లో సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో, నిండుగా కలకలలాడాలని ,ఆ దేవాతి దేవుడు బాల యేసుని మొరపెట్టుకుంటున్నానుఅన్నారు.తదనంతరం ధర్మసాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా క్రిస్మస్ కేకును కట్ చేసినారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మార్కెట్ డైరెక్టర్ బొడ్డు ప్రదీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు జాలిగాపు దుర్గయ్య, మాజీ సహకార సంఘ డైరెక్టర్ బొడ్డు లెనిన్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కోఆప్షన్ మెంబర్ జుబేదా బేగం లాల్ , నూతన సర్పంచ్ , వార్డు మెంబర్లు, క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధుల గుర్తింపు కార్యక్రమం డి ఎం హెచ్ ఓ




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 24,** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శేఖరం బంజర యుపిహెచ్సి పరిధిలోని మంచి కంటి నగర్ ని సందర్శించడం జరిగినది. కుష్టు వ్యాధుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా మంచి కంటి నగర్ నందు జరుగుతున్న సర్వేను పరిశీలించారు. అదేవిధంగా యూపీహెచ్సీని ఆకస్మిక తనిఖీని నిర్వహించి రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది సకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని సూచించడం జరిగినది పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో యుపిఎస్సి వైద్యాధికారి డిపిఎంవో మోహన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 24,** కిన్నెరసాని ప్రకృతి సౌందర్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఏరు రివర్ ఫెస్టివల్లో భాగంగా మంగళవారం ఆళ్లపల్లి మండలం రాయపాడు గ్రామం నుండి మొతలగూడెం వరకు కిన్నెరసాని రివర్ వాక్ కార్యక్రమాన్ని విజజయవంతంగా నిర్వహించారు. ఉదయం 8.00 గంటలకు ప్రారంభమైన ఈ రివర్ వాక్లో యువత పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొని, కిన్నెరసాని నది పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, నదుల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, యువతతో కలిసి రివర్ వాక్లో పాల్గొని వారితో మమేకమయ్యారు. నది తీర ప్రాంతాల వెంట సాగిన ఈ వాక్ సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలు, కిన్నెరసాని నది పరిసర ప్రాంతాల సహజ సంపద, అలాగే జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల విశిష్టతను యువతకు కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతాలు, నదులు, జలపాతాలు, ప్రకృతి వనరులు పర్యాటకులను ఆకర్షించే సామర్థ్యం కలిగి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ విధంగా జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలను యువతకు వివరిస్తూ రివర్ వాక్ కార్యక్రమం ముందుకు సాగింది.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కిన్నెరసాని నది జిల్లా జీవనాధారంగా ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యతకు కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. నది చుట్టూ ఉన్న పచ్చని అడవులు, సహజ వనరులు, జీవ వైవిధ్యం భవిష్యత్ తరాలకు కాపాడాల్సిన అమూల్యమైన సంపద అని తెలిపారు. ఈ ప్రకృతి సౌందర్యాన్ని సంరక్షించుకుంటూనే దేశ విదేశాలకు పరిచయం చేస్తే జిల్లాలో పర్యాటక రంగం మరింతగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

ఏరు రివర్ ఫెస్టివల్ ప్రధాన లక్ష్యం జిల్లాలోని నదుల, పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమేనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రవాణా, స్థానిక ఉత్పత్తుల విక్రయాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని వివరించారు. యువత సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా కిన్నెరసాని నది ప్రకృతి అందాలు, జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రపంచానికి తెలియజేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫోటోగ్రఫీ, వీడియోలు, డాక్యుమెంటరీలు, రీల్స్, బ్లాగుల ద్వారా ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేలా కృషి చేయాలని సూచించారు. అదే సమయంలో నదులను కాలుష్యరహితంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి దిశగా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి యం. పరంధామ రెడ్డి, స్థానిక అల్లపల్లి మండల ఎంపీడీవో శ్రీను, తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంఈఓ సంతా రావు, కృష్ణయ్య, గ్రామ సర్పంచ్ చిన్న పాపయ్య, పంచాయతే సెక్రెటరీ వరుణ్, టి ఎన్జీవోస్ ఉద్యోగ సంఘాల నాయకులు భార్గవ్ చైతన్య, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ మహిధర్, నాగేంద్ర, ఆర్చరీ కోచ్ కల్యాణ్, సైకిలింగ్ నాగేశ్వర రావు, ఉదయ్ కుమార్, టైక్వాండో రమేశ్, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్, స్థానిక యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ స్థలాన్ని సందర్శించిన ఎజిలిటీ కంపెనీ ప్రతినిధులు.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు , వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు చింతకాని – ముదిగొండ మండలాలకు సంబంధించిన నూతన మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని నిర్మించుటకు గాను ఎజిలిటీ కంపెనీ ప్రతినిధులు మార్కెట్ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ పరిశీలన ఆధారంగా సమగ్ర నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించనున్నట్లు, అలాగే నివేదిక ఆమోదం అనంతరం త్వరలోనే నూతన మార్కెట్ కార్యాలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఎజిలిటీ కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు.

ఈ నూతన వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ద్వారా చింతకాని మరియు ముదిగొండ మండలాల రైతులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.


ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.ఏ. అలీమ్ ఎజిలిటీ కంపెనీ ప్రతినిధి సురేష్ కుమార్ , మత్కేపల్లి





వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు వైస్ చైర్మన్ పరసగాని తిరుపతిరావు , బందెల నాగార్జున మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ గా పదవీ ప్రమాణం స్వీకారం చేసిన ప్రభు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండలపరిధిలోని తిమ్మినేనిపాలెంగ్రామ నూతన సర్పంచ్ గా కొమ్ము ప్రభు పదవీ ప్రమాణం స్వీకారం చేసి పదవిబాధ్యతలు స్వీకరించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి శశికళ నూతన సర్పంచ్ ప్రభు, ఉపసర్పంచ్ బుచ్చిబాబు మరియు వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ బాధ్యతను,తన కర్తవ్యాలను అంతఃకరణ శుద్ధితో నిర్వహిస్తానని ఆయన అన్నారు.సోమవారం నిర్వహించిన తొలిసమావేశంలో గ్రామంలో పెండింగ్ పనులపై దృష్టి సారించి త్వరలో పూర్తిచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పాలన అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని,ప్రజలకు జవాబుదారీగా ఉంటామని స్పష్టం చేశారు. సర్పంచ్ ను పలువురు శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు హనుమంతరావు,మీరాసాహెబ్,బాబు ఆదిలక్ష్మీ,మమత గ్రామ పెద్దలు దమ్మాలపాటి జగన్మోహన్ రావు,

బి ఆర్ యస్ నాయకులు పోటు నాగేశ్వరరావు,నాదెండ్ల వెంకటేష్,ఆశా కార్యకర్తలు లక్ష్మీ,మంజుల, అంగన్వాడీ కార్యకర్త రాజేశ్వరి, పంచాయతీ కార్మికులు యాకూబ్, యేసోబు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

### పాలక వర్గాన్ని సన్మానించిన మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్

**డిసెంబర్ 23 సీ కే న్యూస్ చేగుంట**: గ్రామ ప్రజల నమ్మకాన్ని, నిబద్ధతతో, పని చేసి మాట నిలబెట్టుకోవాలని సర్పంచ్,వార్డు సభ్యులకు, చేగుంట వ్యవసాయ అధికారి హరిప్రసాద్, అన్నారు,చందాయిపెట్ వ్యవసాయ గ్రామ క్లస్టర్ వ్యవసాయ అధికారి భువనేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్లస్టర్ పరిధిలో ఉన్న పాలకవర్గాన్ని సన్మాన కార్యక్రమం నిర్వహించారు, క్లస్టర్ పరిధిలో ఉన్న చందాయిపెట్, కసన్ పల్లి, పెద్ద శివనూర్, గ్రామ నూతన సర్పంచ్, పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చందాయి పెట్ గ్రామ సర్పంచ్ తాలూకా మహేశ్వరీ సాయిబాబా, ఉపసర్పంచ్ నగేష్ గుప్తా, పెద్ద శివనూర్ సర్పంచ్ ఎర్ర నర్సిములు, ఉపసర్పంచ్ అన్నం మల్లేష్, కసన్ పల్లి బిక్య నాయక్, ఉపసర్పంచ్ నీలంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొహమ్మద్ ముజామిల్,వార్డ్ మెంబర్లు, మధు యాదవ్, మంగ రామ గౌడ్, దప్పు ఉమారాణి కుమార్, దండు అమృత సతయ్యా, గొండ ముత్యాలు స్వామి,అచంపేట్ యాదగిరి, దొబ్బల మధు, బుడ్డ మహేష్, బిట్లా మహేష్, గ్రామ ప్రజలు ఆనందస్ ఆంజనేయులు, బాసరాజు, అవుబోతు కిష్టయ్య, దండు నర్సిములు,శేఖర్, దేవి,తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ కంటి ఆసుపత్రి ఉచిత వైద్య శిబిరం.

- కంటి వైద్య పరీక్షలు ప్రారంభించిన సర్పంచ్ కిలారి మనోహర్ బాబు.
- వైద్య సేవలు నిర్వహించిన డాక్టర్ జి రవిచంద్ర.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండల కేంద్రంలో మంగళవారం నాడు లయన్స్ కంటి ఆసుపత్రికి వైరా వారి ఆధ్వర్యంలో చింతకాని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య పరీక్షలు ను స్థానిక సర్పంచ్ కిలారి మనోహర్ బాబు ప్రారంభించారు,వారు మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించే ఇలాంటి వైద్య సేవలను ప్రజలు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఇలాంటి కార్యక్రమాలు మునుముందు మన గ్రామంలో మరెన్నో తీసుకురావాలని గ్రామ ప్రజల ఆరోగ్యాలకు అన్ని విధాల సహకరిస్తామని ఆయన తెలిపారు.అనంతరం నూతన సర్పంచ్ ని లయన్స్ కంటి ఆసుపత్రి వైద్యులు రవిచంద్ర శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిలారు జగన్ మోహనరావు,ఉప సర్పంచ్ కోల ఉమారాణి,కోల నాగేశ్వరావు,కిలారి బాబురావు, పొనుగోటి బాబు,గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు,లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కీ,శే ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునికి శ్రద్ధాంజలి.

- పాల్గొన్న జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి మండల నాయకులు కనకాచారి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 23.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురా%శీ% గ్రామానికి.చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్రీస్తు శేషులు బోడ సుదర్శన్ మరణించడం జరిగినది వారి కుటుంబాన్ని పరామర్శించి న జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ కాంగ్రెస్ పార్టీ. ఓ.బి సి సెల్ అధ్యక్షుడు చిలకమర్రి కనుకచారి, సిపిఐ నాయకులు బుర్ర మల్లేశం, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది,

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాలుగవ మహాసభలు విజయవంతం చేయండి.

- టీపీఎఫ్ కరపత్రాల ఆవిష్కరణ
- గాదె ఇన్నయ్య అక్రమ అరెస్టును ఖండించండి - ప్రజా సంఘాలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 23.** మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28,29న జరిగే టిపిఎఫ్ రాష్ట్ర నాలుగోవ మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు
ఈ సందర్భంగా టీపీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కావలి యాదయ్య, మండల కమిటీ కన్వీనర్ రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష సాధన ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ క్రియాశీల పాత్ర నిర్వహించిందని మలిదశ ఉద్యమ సందర్భంలో తెలంగాణ జనసభ, తెలంగాణ ఐక్య కార్యచరణ కమిటీ గా ఆ తర్వాత 2009 డిసెంబర్ ప్రకటన వచ్చి వెనుకకు వెళ్ళిన సందర్భంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఉద్యమానికి ఎదురవుతున్న ఆటంకాలను గమనించి 2010 అక్టోబర్ 9న అమరుడు గద్దర్, ఆకుల భూమయ్య,ప్రజాస్వామిక ఉద్యమకారుల నేతృత్వం లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ గా ఆవిర్భవించింది.ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణే లక్ష్యంగా పోరాడాలని ఈ రాజకీయ పార్టీల పొత్తులు లాబింగ్ తో తెలంగాణ రాదని కేవలం పార్లమెంటు బిల్లు ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధిస్తామని అందుకోసం నిరంతర పోరాటం అవసరమని గుర్తించి అనేక ఉద్యమ శక్తులను సంఘాలను విద్యార్థి ఉద్యమాలను ఏకతాటిపైకి తెచ్చి ఊరు ఊరు తిరిగి తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని ముందు వరుసలో ఉండి నడిపిందని అందుకోసం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జనసభ నుండి మొదలుపెడితే తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యేవరకు అనేక త్యాగాలకు సిద్ధపడుతూ కామ్రేడ్ బెల్లి లలిత, కనకాచారి, ఆకుల భూమయ్య, పులి మామిడి మద్దిలేటి, వంటివారిని ఎందరినో కోల్పోయిన కూడా ప్రజల ఆకాంక్ష అయిన ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమాన్ని కాపాడుకుంటూ వచ్చిందని రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా తెలంగాణ ఉద్యమంలో భాగమైన మౌలిక ఆకాంక్షల హక్కుల సాధన కోసం నిరంతరం ఇక్కడ ప్రభుత్వాలను నిలదీసి పోరాడుతున్న సందర్భంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొంది చివరకు గత ప్రభుత్వం టీపీఎఫ్ పై నిషేధాన్ని విధించి రాష్ట్ర కమిటీ నాయకులపై కేసులు పెట్టి నెలలు సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధించింది అయినా కూడా నిర్బంధాన్ని ఎదిరించి తిరిగి నిలబడి శక్తిని కూడగట్టుకొని పోరాడుతుంది. ఈ సందర్భంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ డిసెంబర్ 28,29 తేదీలలో హైదరాబాదులో రాష్ట్ర నాలుగో మహాసభలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రజలు ప్రజాసామిక వాదులు మేధావులు రచయితలు పాల్గొని తెలంగాణ ప్రజాస్వామిక హక్కుల పోరాటంలో ముందు నడవాల్సిందిగా పిలుపునిచ్చారు.

తెలంగాణ ఉద్యమకారులు,భారత్ బచావో నాయకుడు ప్రజాస్వామికంగా తన గొంతును వినిపిస్తున్న గాదె ఇన్నయ్యను (ఎన్ఐఏ) పోలీసులు అక్రమంగా నిర్బంధించి అరెస్ట్ చేయడాన్ని ప్రజా సంఘాల నాయకులు ఖండించారు. బేషరతుగా గాదె ఇన్నయ్యను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి. ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు కందుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను పల్లె దవాఖాన తనిఖీ చేసిన సర్పంచ్ పర్చ రామచంద్రావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం గ్రామంలోని ఉన్న వైద్యశాల పల్లె దవాఖాన తనిఖీలు చేశారు... ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో మందులు ఉండేలా చూడాలని , వైద్యం కోసం వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో తుమాటి సుధాకర్ రెడ్డి , గంటేల స్వామిదాస్, ఎస్ కే జానీ, గుండ్ల రాంబాబు పాల్గొన్నారు...

## ప్రభుత్వ పాఠశాల ను సందర్శించిన తూప్రాన్ ఆర్డీఓ




**డిసెంబర్ 23 (సి కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం చందాయిపెట్ లో గల పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను తూప్రాన్ ఆర్ డి ఓ, జయచంద్ర రెడ్డి ఈమెంట్ ఎక్స్పర్ట్ టాక్ లో కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలతో మంచి అలవాట్ల పెంపొందించుకునే, అంశంల గురించి పిల్లలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విట్టల్ రెడ్డి, నర్సింలు, దామోదర్, యాదగిరి, గిరిధర్, సిద్ది రాములు, రాములు, శంకర్, అనిత,తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామానికి ఐదు సంవత్సరాలు ఉచిత మంచి నీళ్లు

ఫైల్ పై సంతకం చేసిన సర్పంచ్ నాగుల సత్యనారాయణ యాదవ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నాగుల సత్యనారాయణ యాదవ్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు వారు గెలిస్తే ఐదు సంవత్సరాలు ఉచితంగా మంచి నీళ్లు అందిస్తా అని మాట ఇచ్చారు ఇచ్చిన మాటను నిలబెడుతూ నేడు ఫైల్ పై తోలి సంతకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేసే అవకాశం కలిపించారు.ప్రజాసేవ నా లక్ష్యం గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తా అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ పర్చ రామచంద్రరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామం పంచాయతీ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామంలోని ఉన్న ప్రైమరీ స్కూల్ పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.. ఈ సందర్భంగా విద్యార్థులతో విద్యాబోధన ఎలా ఉంది సరైన వసతులు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం అయ్యారు వచ్చే విద్యా సంవత్సరానికి పాఠశాలలో విద్యార్థులు పెరిగేలా కృషి చేయాలని , పదవ తరగతిలో జిల్లాస్థాయిలో ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు... ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాధవి, వార్డు సభ్యులు శ్యామకూరి రామారావు , గుండ్ల బేబీ రాణి, సోంపొంగు రమణమ్మ, గుండ్ల అనిల్ కుమార్ , గుండ్ల కళ్యాణి,గుండ్ల భద్రమ్మ,కాసిమల కిరణ్,కాసిమల సరిత, పర్చగాని వెంకట రాములు పాల్గొన్నారు...

# గొర్రెలు,మేకల నట్టల నివారణ మందులు పంపిణీ.

- సర్పంచ్ కిలారు మనోహర్,వెటర్నరీ డాక్టర్ రాంజీ.

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రంలో మంగళవారం నాడు గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందులను చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు ప్రారంభించారు.గొర్రెల,మేకలు లో వచ్చే ఈ నట్టలను సాధ్య మైనంత త్వరగా సరైన సమయంలో మందులు అందించాలని సూచించారు.గొర్రెల లో వచ్చే అంపిటోమ్స్ రకపు నట్టలను పొట్ట జలగలు,ఎర్ర నట్టలు,ఎర్ర పురుగులు అని వివిధ రకాలుగా పిలుస్తారు అని,గొర్రెల జీర్ణ వ్యవస్థలో ఏర్పడి బరువు తగ్గడానికి,రక్తహీనత,తిన్న ఆహారం అరగక,దవడల కింద నీరు రావడం,వేరేచనలు వంటి లక్షలు ఉంటే వెంటనే దగ్గరలోని పశు వైద్యశాల వద్దకు వెళ్ళి నట్టల నివారణ మందులు అందించాలని డాక్టర్ రాంజీ తెలిపారు.



ఈ కార్యక్రమంలో పొనుగోటి వెంకటేష్,కొప్పెరా శ్రీను మరియు చింతకాని పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన పర్చ రామచంద్రరావు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ గ్రామం. సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గా మరియు పాలక మండలి సభ్యులు గా స్పెషల్ ఆఫీసర్ పర్విన్పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది...
శ్రీమతి తంగిరాల మాధవి( 4వార్డు ) ఉప సర్పంచ్
శ్యామకూరి రామారావు 1 వార్డు
గుండ్ల బేబీ రాణి 2 వార్డు
సోంపోగు రమణమ్మ 3 వార్డు
గుండ్ల అనిల్ కుమార్ 5 వార్డు
గుండ్ల కళ్యాణి 6వార్డు
లిశ్రీమతి గుండ్ల భద్రమ్మ 7 వార్డు
కాశీ మాల కిరణ్ 8 వార్డు
కాసిమాల సరిత 9వార్డు
పర్చగాని వెంకటరాములు 10 వార్డు
ఈ కార్క్రమానికి అధిక సంఖ్యలో హాజరైన గ్రామస్తులు నూతనంగా ఏర్పడిన పాలకవర్గానికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు..

## నేరడ గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా కొత్త మోటర్ ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం నేరేడు గ్రామంలోగత కొన్ని రోజులు గా పనిచేయని మోటార్ తీసివేసి కొత్త మోటార్ ఏర్పాటు చేసి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నేతాజీ ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఉపసర్పంచ్ కోట బాలయేసు గ్రామ సెక్రటరీ అర్జున్ మాజీ ఉపసర్పంచ్ గోపాలరావు ,చెవుల తిరపతి రావు ,మట్ట సైదా గోగుల ఆది మంచాల శంకర్ రావు ,సలామ్, గ్రామ పంచాయతీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## .నాడు చేగుంట లో మంత్రి పర్యటన నూతనసర్పంచ్ లకు సన్మానం, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ



**డిసెంబర్ 23 సి కే న్యూస్ చేగుంట:** ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి , దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి,చేగుంటపట్టణకేంద్రంలోగల రైతువెదిక వద్ద మండలం ఉన్న లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి%ఒ% షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ నిర్వయించి, అనంతరం మండల లో ఉన్న నూతన సర్పంచులకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించబడుతుందని చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ తెలిపారు,

# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు,

మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్

**డిసెంబర్ 23 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండల క్రైస్తవ సోదరులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ లోక రక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాపాలను తొలగించేందుకు కన్యక గర్భమున జన్మించాడని తెలిపారు. సమస్త ప్రాణులపై అపారమైన ప్రేమను చూపిన యేసు కరుణామయుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన చూపిన ప్రేమ, క్షమ, త్యాగ మార్గంలో క్రైస్తవులు నడవడంతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరికి కరుణ పంచాలని పిలుపునిచ్చారు.
క్రిస్మస్ సందర్భంగా కేక్ కటింగ్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ఆనందకరమని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలకు



సమాన గౌరవం ఇస్తూ, క్రిస్మస్ పండుగను అధికారికంగా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

## కుల మతాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి హే లక్ష్యం, ఉపసర్పంచ్ షేక్ సద్దాం హుసేన్



**డిసెంబర్ 23 (సి కే న్యూస్) చేగుంట :**మసాయిపెట్ మండల పరిదిలోని చెట్ల తిమ్మాహి పల్లి గ్రామ పంచాయతీ లో ఉపసర్పంచ్ షేక్ సద్దాం హుసేన్ ను ముస్లిం మైనారిటీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ సద్దాం హుసేన్ మాట్లాడుతూ
తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డ్ ప్రజల రుణం తీర్చుకుంటానని , కుల మతాలకు అతీతంగా గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తానని, గ్రామ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని,గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు,ఈ కార్యక్రమం లో షేక్ సర్వర్, షేక్ మజార్, షేక్ ఇర్ఫాన్, షాదుల్లా ఖాన్, ఇలియాస్ ఖాన్, షఫీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల గ్రామ నూతన సర్పంచ్ తండ మంజులని సన్మానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఎమ్మెల్యే బీర్ల



**సి కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్:** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పల్లెర్ల గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన తండ మంజుల నర్సింహా గౌడ్ ని ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మహిళా కో-ఆపరేటివ్ ఛైర్పర్సన్ బండ్రు శోభరాణి తండ మంజులని శాలువాతో ఘనంగా సన్మానించి షీల్డ్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాట్లాడుతూ నన్ను సన్మానించడం సంతోషంగా ఉంది పల్లెర్ల గ్రామాన్ని అభివృద్ధి చేస్తా గ్రామ ప్రజలందరూ కృషి చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి పాక్స్ చైర్మన్ శేఖర్ రెడ్డి పల్లెర్ల ఉప సర్పంచ్ కనుకుంట్ల సారయ్య మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిలారి మనోహర్ కు సత్కారం.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మండల కేంద్రం చింతకాని సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన కిలారి మనోహర్ కు సత్కారం నిర్వహించారు. మండల అధికారులు, వివిధ శాఖల అధికారులతో పాటు జర్నలిస్టు సోదరులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గార్లపాటి రమేష్, జొన్నలగడ్డ మల్లేశ్వరి ,గంటల తిరుపతా చారి , గుడిది పిచ్చయ్య, వెన్న బోయినసురేంద్రకుమార్,అశోక్, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంబికను సన్మానించిన ప్రెస్ క్లబ్ సభ్యుల.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మడుపల్లి అంబికను మండల ప్రెస్ క్లబ్ సభ్యులుఘనంగాసన్మానించారు .కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుపల్లి భాస్కర్ గౌడ్, మడిపల్లి నాగేశ్వరరావు, మడుపల్లి రాంప్రసాద్ జర్నలిస్టులు జొన్నలగడ్డ మల్లేశ్వరి, గుడిది పిచ్చయ్య ,గంటల తిరుపతా చారి ,అశోక్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖిన= ఫౌండేషన్ తరుపున మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం



సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:యాదాద్రి భువనగిరి:- జిల్లా ఆత్మకూరు (యం) మండలం పల్లెపహాడ్ గ్రామంలో22/12/2025 రోజున మధ్యాహ్నం 12.15 గంటలకు గజ్జెల్లి లచ్చమ్మ అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత శ్రీ కొప్పుల హరిదీప్ రెడ్డి గారి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000? రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ %ద% గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు,మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య ,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, అల్లంశెట్టి పరశురాములు,సుంకరి రామచంద్రు, సుంకరి పరుశురాములు, ఆకుల వెంకయ్య, మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్ మాజీ వార్డ్ మెంబెర్స్ వడ్డెబోయిన సుధాకర్, గజ్జెల్లి పరశురాములు,ముత్తినేని సత్యనారాయణ, శెట్టిపల్లి కుమార్, బూడిది నరసింహా, వడ్డెబోయిన వెంకటేష్ ఆకుల సత్తయ్య, కొత్తపెల్లి కృష్ణమూర్తి, కొత్తపెల్లి సత్తయ్య,లక్కర్స్ సత్యనారాయణ,గజ్జెల్లి జానీ కొత్తపెల్లి కృష్ణమూర్తి, గజ్జెలి శ్రీరాములు,గజ్జెల్లి ఎల్లయ్య, గజ్జెల్లి పవన్ ఓర్సు యాదగిరి, ఓర్స్ నవీన్, గజ్జెల్లి ఎల్లయ్య,గజ్జెల్లి ముత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్ ను సన్మానించిన, వ్యవసాయ అధికారి,హరిప్రసాద్



డిసెంబర్ 23 సీ కే న్యూస్ చేగుంట :చేగుంట మండల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చందాయిపేట గ్రామానికి చెందిన, ఎండి మొహమ్మద్ ముజామిల్ ను చేగుంట మండల వ్యవసాయ అధికారి, హరిప్రసాద్, ఏ ఈ ఓ, భువనేశ్వరి, వారిని శాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొన్నారు,

## సర్పంచ్ పర్చ రామచంద్రరావు కలిసిన రిటైర్డ్ ఉపాధ్యాయులు



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో నూతనంగా సర్పంచిగా పర్చ రామచంద్రరావు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా చిన్నమండవ గ్రామంలో పాఠశాలలో గతంలో పనిచేసిన రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఆదినారాయణ కలిసి సర్పంచి ని సన్మానించడం జరిగింది అనంతరం పాఠశాలలోని తిరిగి అవసరమైన నిధులు మంజూరు అయ్యేలా చూడాలని ఉపాధ్యాయులు సర్పంచ్ ని కోరారు...

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా సింగరేణి దినోత్సవ వేడుకలు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 23,కొత్తగూడెం ఏరియా నందు సింగరేణి దినోత్సవ వేడుకలు తేదీ.23 ఉదయం 9.30 గంటలకు కొత్తగూడెం ఏరియా 3 ఇంక్లైన్ నందు గల జి.ఎం కార్యాలయం నందు నిర్వహించిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సింగరేణి పతాక ఆవిష్కరణ చేశారు.ముందుగా జిఎం జ్యోతి ప్రజ్వలన, కేక్ కట్ చేసి ఉద్యోగులందరి కీ సింగరేణి దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన టెక్నాలజీ తో ముందుకు కొనసాగుతూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను, సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులను, కార్మికులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులను వారు అభినందించారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించడం జరిగింది. అదే విధంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని మన రాష్ట్రములో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థగా, అంతే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా ఉండడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ సంస్థలో పని చేస్తున్న మనమందరము ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కనుక సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ఏంతో వైభవంగా జరుపుకోవడం మన కర్తవ్య%శీ%గా గుర్తించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరములో కొత్తగూడెం ఏరియా కు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణ తో సాధించడంలో భాగస్థులైన ఉద్యోగులను, సూపర్వైసర్లను, యూనియన్లను అదికారులను అభినంధించినారు.ఇదే స్ఫూర్తి ని కొనసాగిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు నెలలు కూడా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ఉద్బోధించినారు. అనంతరం ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తి లక్ష్యాలను సాధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు, అధికారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి.

ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు తో పాటు కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , సి.ఎం.ఓ.ఏ. కొత్తగూడెం ఏరియా ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఇంచార్జ్ ఎస్ఓటు జిఎం ఎం. వెంకటేశ్వర్లు, ఎ.జి.ఎం. (పర్సనల్) జి. వి. మోహన్ రావు, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహాతో, సేవ సెక్రటరీ వై అనిత, అన్ని విభాగాల అధిపతులు, అధికారులు, సూపర్వైజర్లు, ఉద్యోగులు, ఇతర సేవా సభ్యులు జిఎం.కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ, మ్యాపింగ్ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి.

- సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ 15 రోజుల్లో పూర్తి చెయ్యాలి...
- తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 23,జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ, డేటా మ్యాపింగ్ పనులను నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ అన్నారు.

మంగళవారం ఐడీఓసి కార్యాలయంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్తో కలిసి భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, ఐటీడీఏ పీవో రాహుల్, అన్ని మండలాల తహసీల్దార్లతో ఓటరు జాబితా సవరణ, మ్యాపింగ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ, సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూసేకరణ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితాలో ఉన్న డూప్లికేట్ ఎంట్రీలు, , బ్లర్ ఫోటోలు, ఇతర లోపాలను గుర్తించి నిబంధనల ప్రకారం సరిదిద్దాలని సూచించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమన్వయంతో పని చేసి ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఎఈఆర్ఓ లు తమ పరిధిలో పూర్తి బాధ్యత తీసుకుని, బీఎల్ఓలకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. బీఎల్ఓలు ఇంటింటికి వెళ్లి క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన నిర్వహించి ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ స్టేషన్కు సంబంధించి క్షుణ్ణంగా పరిశీలించి మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. వెబ్సైట్లో అందుబాటులో ఉన్న హౌస్ నంబర్, పేరు, ఈపిక్ నంబర్ సెర్చ్ ఆప్షన్లు డేటా మ్యాపింగ్ను సులభతరం చేస్తున్నాయని తెలిపారు. అవసరమైన చోట్ల అదనపు సిబ్బంది, కంప్యూటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

రేపు అన్ని మండలాల్లో తహసీల్దారులు ఒకటి ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం, మరొకటి తక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేసి మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా స్థాయికి తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా మ్యాపింగ్ పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఓటరు జాబితా మ్యాపింగ్ను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని, అత్యంత జాగ్రత్తగా మ్యాపింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అలసత్వం ప్రదర్శించరాదని స్పష్టం చేశారు.

సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ డిస్ట్రిబ్యూటరీ కెనాల్కు సంబంధించిన భూసేకరణను 15 రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ తహసీల్దారులను ఆదేశించారు. ఈ కెనాల్ కోసం అన్నపురెడ్డిపల్లి, బూర్గంపాడు, అశ్వాపురం, చంద్రుగొండ, చుంచుపల్లి, దమ్మపేట, జూలూరుపాడు, కొత్తగూడెం, ములకలపల్లి, పాల్వంచ, సుజాతనగర్ మొత్తం 11 మండలాల్లో అవసరమైన భూసేకరణకు సంబంధించిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేయర్లు ప్రతిరోజూ ఏ మండలాల్లో ఎంతవరకు సర్వే పూర్తయిందో పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు మండలాల్లోని 30 గ్రామాల్లో భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సీతారామ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ భూసేకరణ, సీతమ్మసాగర్ ప్రాజెక్టు భూసేకరణ పనులను భద్రాచలం సబ్ కలెక్టర్ పర్యవేక్షించాలని సూచించారు.

తహసీల్దార్లు తమ పరిధిలోని పీపీసీ కేంద్రాలు, రైస్ మిల్లులను నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన అశ్వరావుపేట చెక్పోస్ట్ వద్ద ఇసుక, ధాన్యం అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు 'మన ఇసుక %-% మన వాహనం' కార్యక్రమాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని తహసీల్దారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపరింటెంట్ ధారా ప్రసాద్, భూసేకరణ సిబ్బంది యాసీన్, ఎన్నికల శిక్షకుడు సాయికృష్ణ, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ కబడ్డి టీం కు శిక్షణ ఆత్మకూర్ లో



సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ ఇటీవల జరిగాయి వారికి నేతాజీకి యువజన మండలి ఆధ్వర్యంలో నాల్గు రోజులుగా ఆత్మకూరు ఉన్నత పాఠశాల ఆవరణలో శిక్షణ ఏర్పాటు చేసారు జిల్లా మోడ్రన్ కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు వారికి కృతజ్ఞతలు తెలిపారు ఆత్మకూరు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి క్రీడాకారులకు యూనిఫాం అందిస్తున్నారు తేది 26 డిసెంబరు న జరుగు రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలలో ఈ జట్టు పాల్గొనున్నది ఆత్మకూరు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కొత్త మాధవ రెడ్డి ఫిజీకల్ డైరెక్టర్ పి.ఇందిర ఈ శిక్షణ పర్యవేక్షిస్తున్నారు ఎల్మనేటి బుచ్చయ్య వారి కుమార్తె జ్ఞాపకార్థం క్రీడాకారులకు పండ్లు గుడ్లు అందించారు

ఈ కార్యక్రములో ఫిఈటీ ఉప్పలయ్య నేతాజీకి యువజన మండలి అధ్యక్షుడు దొంతరబోయిన మురళీ కృష్ణ ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్ దొంతర బోయిన భాస్కర్ బూడిద శేఖర్ గుండెగాని కిరణ్ సూర్య గడ్డం సతీష్ యాస మహేందర్ రెడ్డి ఎల్మినేటి మురళీ బందారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామ పంచాయితి నందు ఇందిరా మహిళా డైరీ పాడి రైతుల అవగాహన కార్యక్రమం





సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఐ.పి.యం నాగపుల్లారావు మాట్లాడుతూ పాడి రైతులందరూ ఇందిరా వారికి పాలు పోయడం ద్వారా అత్యధిక మద్దతు ధర, చెల్లింపులు విషయంలో లాబ్దిదారులకు ఎటువంటి జాప్యం లేకుండా ఉండటం, ఇందు లో సభ్యత్వం కల్గిన వారందరికి సామజిక వర్గాన్ని బట్టి రాయితీలు, ఉపాది హామీ పథకం ద్వారా షెడ్లు స్వతహాగా నిర్మాణం చేయలేని వార్కి అర్హత బట్టి నిర్మించి ఇవ్వడం, ఇది మహిళ సభ్యుల చేత నిర్వహించబడుట వలన ఈ కార్యక్రమ నిర్వాహణ ద్వారా వచ్చే ఆదాయాలు కూడా సభ్యత్వం కలిగినా సభ్యులకే వర్తిస్తాయని తెలియజేస్తు ఈ లాభాలుతో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి వారి కుటుంబాల ఆదాయం అభివృద్ధి చెందాలని ఇంకా సభ్యత్వం వాటాధనం చెల్లించని వారు ఈ పథకం నందు సభ్యులుగా చేరాలని తెలియ జేస్తూ పాడి రైతులు అందరికీ ఈ కార్యక్రమం పై ఆహవగాహన కల్పించడమే గాకుండా వారి సందేహాలనను తీర్చడం జరిగింది.

ఈ కార్యక్రమంకు హజరైన మత్కేపల్లి వ్యవసాయ మర్కెట్ కమిటి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇది డిప్యూటి సీఎం గారు చాలా దూరదృష్టితో రాష్ట్రంలో ఎక్కడ లేని ఈ కార్యక్రమంను మన నియోజక వర్గంలో మధిర సోదరీమణులు అందరూ ఆర్థికంగా ఎదగాలని, ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. సబ్యత్వం చెల్లించిన ప్రతి ఒకరికి గేదెలు వస్తాయి అందుకని ముందుగా షెడ్లు నిర్మాణం చేపట్టాలని సుచించారు

సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ కుటుంబంలో మహిళ ల పాత్ర చాలా ముఖ్యం.ఆదాయం మార్గాలు పెంచు కోవడం ద్వారా మన పిల్లలను మంచిగా చదివించుకోవచ్చు, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అని ఇలాంటి ప్రబుత్వ పథకాలు వినియోగించు కోవాలని అన్నారు మహిళలు అన్ని రంగాలలో ముందాండాలని అందుకు అధికారులు సహకరించాలని కొరారు

వెటర్నరీ డాక్టర్ , పశువుల పట్ల, పాల దిగుబడి గురించి అవగాహనా కల్పించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ ,ఇందిరా డైరి %జజ%. జాన్సి బాయి %జజ% వెంకటేశ్వర్లు , %జజ% భాస్కరరావు, గ్రామ సమ్యక్య అద్యక్షురాలు పంచాయతి సెక్రెటరీ వి.ఓ ఎలు, పంచాయితీ సిబ్బంది పాల్గున్నరు

# ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థనుతీర్చిదిద్దుతున్నాం



- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- గ్రీన్ ఎనర్జీ రంగం వైపు సింగరేణి విస్తరణకు చర్యలు
- ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలి

**ఖమ్మం/సత్తుపల్లి,23 డిసెంబర్, తల్లాడ సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**ప్రపంచంతో పోటీ పడేలా సింగరేణి సంస్థను తీర్చిదిద్దుతున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జి.ఎం. కార్యాలయ భవనాన్ని సింగరేణి సంస్థ సి.ఎం.డి. కృష్ణ భాస్కర్, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ 137వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కార్మికుల మధ్య జరుపుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ నూతన జీఎం కార్యాలయం విశాలంగా నిర్మించుకొని నేడు ప్రారంభించామని అన్నారు. సింగరేణి సంస్థ నేడు 45 వేల శాశ్వత ఉద్యోగులు, 40 వేల కాంట్రాక్టు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిందని అన్నారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అవసరమైన బొగ్గు సరఫరా చేస్తూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు సింగరేణి సంస్థ కృషి చేస్తున్నదని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ఉన్న విద్యుత్ కేంద్రాలు బొగ్గు వాడుకోవడం కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా మనం సరఫరా చేస్తున్నామని, విద్యుత్ ఉత్పత్తికే కాకుండా వ్యాపార అవసరాలకు కూడా మనం బొగ్గును సరఫరా చేస్తున్నామని అన్నారు. బొగ్గు ఉత్పత్తి కంపెనీలు గతంలో ప్రభుత్వ పరంగానే ఉండేవని, కాలక్రమేణ వచ్చిన మార్పులతో ప్రైవేట్ సంస్థలకు కూడా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. బొగ్గు మైన్స్ ఆక్షన్ లో ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటున్నాయని, విదేశాల నుంచి కూడా బొగ్గు దిగుమతి చేసుకునే అవకాశం ఉన్నందున పెరిగిన పోటీలో సింగరేణి కాలరీస్ కూడా తట్టుకొని నిలబడాలని అన్నారు. నాణ్యమైన బొగ్గును మార్కెట్ ధరకు సరఫరా చేయాలని, పోటీని తట్టుకునేలా సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి నాణ్యత పెంచుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. సింగరేణి సంస్థకు మైనింగ్ లో ఉన్న ప్రావీణ్యం మరెవరికి ఉండదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు తవ్వకాల్లకే పరిమితం కాకుండా సింగరేణి సంస్థ మరిన్ని రంగాలలో రాణించాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు.గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచాలని ప్రభుత్వం పాలసీలు రూపొందిస్తున్నాయని అన్నారు. ప్రపంచీకరణలో వస్తున్న మార్పులను సింగరేణి కాలరీస్ సంస్థ అలవర్చుకోవాలని, రేర్ ఎర్త్ మినరల్స్, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ వైపు దృష్టి సారించాలని అన్నారు.గ్లోబల్ స్థాయికి ఎదిగాలని, ప్రపంచ వ్యాప్తంగా సింగరేణి జెండా ఎగరాలని డిప్యూటీ సీఎం అన్నారు. సింగరేణి విస్తరణ ప్రపంచ వ్యాప్తంగా జరిగేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. సింగరేణి పరిధిలో ఉన్న బొగ్గు బ్లాకులపై కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ విధిస్తే బయట ఎవరి చేతిలోకి పోకుండా కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేస్తున్నామని అన్నారు.

గ్రీన్ ఎనర్జీ రంగంలో కూడా సింగరేణి అడుగు పెట్టిందని, ప్రయోగాత్మకంగా ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ కూడా నిర్మిస్తామని, రాజస్థాన్ ప్రభుత్వంతో 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సింగరేణి ఎంఓయూ కుదుర్చుకోవడం జరిగిందని అన్నారు.

స్థానిక ఎమ్మెల్యే తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు డిప్యూటీ సీఎం తెలిపారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ సత్తుపల్లి ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను సింగరేణి సంస్థ సిఎస్ఆర్ క్రింద చేపడుతుందని, నాణ్యమైన బొగ్గు అధిక దిగుబడినిచ్చే సత్తుపల్లి ప్రాంతం నుంచి వస్తుందని అన్నారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాలైన కిష్టారం, వెంగళరావు నగర్ , ఎన్టీఆర్ కాలనీ తీవ్ర కాలుష్యంతో ప్రజలు శ్వాస కోస ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ ఇండ్లు కోల్పోయిన 40కుటుంబాలకు నూతన ఇల్లు నిర్మించామని, మరో 200 ఇండ్లు నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్%ఆ%ఆర్ ప్యాకేజీ అందించి మరో చోటుకు తరలించాలని అన్నారు.

అంతకుముందు సింగరేణి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని డిప్యూటీ సీఎం కేక్ కట్ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం జివిఆర్ ఓపెన్ కాస్ట్ మైన్ ను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, సింగరేణి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం

**ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు**

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**రఘునాథపాలెం మండలం జింకల తండా, రామ్ క్యా తండా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గుండాలు జరిపిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, రఘునాథపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మరియు రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్ గారు.

ఎన్నికల్లో ఓడిపోయిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. గెలిచిన ఆనందంలో హద్దులు దాటి, గొడవలకు దిగడం, కొట్టడం అనేది దుర్మార్గపు రాజకీయానికి నిదర్శనం.

ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రిగా ఉన్న వ్యక్తి అండదండలతో కాంగ్రెస్ నాయకులు ఇలాంటి అహంకార చర్యలకు పాల్పడటం మరింత ఆందోళన కలిగిస్తోంది. అధికార బలం ఉందని చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ప్రజాస్వామ్యంలో అంగీకరించలేం.

ఎన్నికల ఫలితాలను శాంతియుతంగా స్వీకరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉంది. కానీ గెలిచిన వెంటనే ప్రతిపక్షాన్ని భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతో దాడులు చేయడం రాజకీయ దౌర్భాగ్యానికి పరాకాష్ట.

ఈ ఘటనపై
సంబంధిత పోలీస్ అధికారులు వెంటనే స్పందించి
దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని
బాధితులకు న్యాయం చేయాలని
మేము డిమాండ్ చేస్తున్నాం.



బీఆర్ఎస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని నమ్మే పార్టీ. మేము చట్టాన్ని గౌరవిస్తాం. కానీ మా నాయకులు, కార్యకర్తలపై దాడులు జరిగితే మాత్రం చూస్తూ ఊరుకునేది లేదు.

ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు నెలకొల్పాలి. లేకపోతే మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమించక తప్పదు.

# జిల్లాలో జీడి రైతులకు మేలు చేద్దాం.






- గొర్రెలు పెంపకం దార్లను ప్రోత్సహిద్దాం.
- డి.హెచ్.ఓ ఎ.రాజశేఖర్,

**కోట ఊరట్ల/అనకాపల్లి సికే న్యూస్ ప్రతినిధి** జీడి రైతులకు మేలు చేద్దాం అని అనకాపల్లి జిల్లా ఉద్యానవన అధికారి ఎ. రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం శ్రీరాంపురం గ్రామంలో జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా సిఫా ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గొర్రెలు పెంపకం దారులను ప్రోత్సహిద్దాం అన్నారు. పాలు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఆర్గానిక్ గా పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర లభించడం కోసం నిర్వహించవలసిన విధానాన్ని వివరించారు. సిఫా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పురాతన విత్తనాల ఎగ్జిబిషన్, ఉత్తమ రైతులకు సన్మానించిన తీరు అభినందనీయం అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి రాజు, వ్యవసాయ శాఖ అధికారులు ప్రసాద్, మోహన్, సరోజిని, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, సంకల్ప ఆర్ట్ విలేజ్ ప్రతినిధి ఆకుల చలపతి రావు, సిఫా ట్రస్ట్ సిఇఒ డాక్టర్ శశిప్రభ ఎఫ్ పి ఒ సిఇఒ రామలక్ష్మి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు మాట్లాడారు. కోటవురట్ల, లమ్మసింగి, డౌనూరు గ్రామాల కు చెందిన ఆదివాసీ లు, ఆదిమ ఆదివాసీలు, దళిత రైతులు పాల్గొన్నారు.

# గడువులోగా మాస్టర్ ప్లాన్ రోడ్లు సిద్ధం కావాలి.

- వి.ఎం.ఆర్.డి.ఎ. అధికారులకు సూచించిన గంటా.



**సింహాచలం సికే న్యూస్ ప్రతినిధి :** భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధమయ్యే సమయాని కి,ముందే 2026ఏడాది జూన్ నాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లు అందుబాటులోకి వచ్చేలా పనులు వేగవంతం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. వీ.ఎం.ఆర్డీ.ఏ కమిషనర్ తేజ్ భరత్ తో కలిసి పాత అడివివరం జంక్షన్ నుంచి గండిగుండం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆయన పరిశీలించారు.ఆరోడ్డులో రెండు చోట్ల విస్తరణ పనులకు అంతరాయం కలుగుతోందని,వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని అధికారులు తెలియజేశారు. అడివివరం గండిగుండం రోడ్డుపై ప్రయాణించే వాహనాలన్నీ సర్వీస్ రోడ్డు మీదుగానే హైవేకు వెళ్లాల్సి రావడం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, దానికి ప్రత్యామ్నాయం చూడాలని గంటా సూచించారు. రూ.175 కోట్ల వ్యయంతో భీమిలి నియోజకవర్గంలోని 26.72 కిలోమీటర్ల పొడవున 7 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. చిప్పాడ,పోలిపల్లి, నేరెళ్లవలస, తాళ్లవలస, బోయపాలెం,కాపులుప్పాడ, గంభీరం హైవే, గంభీరం, శివశక్తినగర్, గంభీరం పరదేశిపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్లు కూడా గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.అనంతరం రామవరం లే అవుట్ సందర్శించి,వీ.ఎం.ఆర్డీ.ఏ అభివృద్ధి చేస్తున్న రామవరం లే అవుట్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్ మంగళవారం సందర్శించారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకున్న భూముల్లో లే అవుట్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఎం.ఐ.జీ హౌసింగ్ కోసం వీ.ఎం.ఆర్డీ.ఏ సేకరించిన 260 ఎకరాల్లో ముందుగా రైతుల కోసం 80 ఎకరాల్లో లే అవుట్ పనులు ప్రారంభించారు. 200 గజాల విస్తీర్ణంలో ప్లాటింగ్ చేసి రైతులందరికీ 80 అడుగుల రోడ్డు దగ్గర ఒకే చోట ప్లాట్లు ఇవ్వాలని రైతులు ఎమ్మెల్యే గంటాను కోరగా.. కమిషనర్ తేజ్ భరత్ అంగీకరించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్, వీ.ఎం.ఆర్డీ.ఏ చీఫ్ అర్బన్ ప్లానర్ శిల్ప, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, జి. సుభాష్ చంద్రబోస్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, గంరెడ్డి స్వామినాయుడు, రమేష్, ఎర్ర రాజు, పాండ్రంగి అప్పలరాజు, లొడగల వెంకట్రావు, సత్య వరప్రసాద్, బలిరెడ్డి మల్లికార్జునరావు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి జనసైనికులు అంకితభావంతో పనిచేయాలి

- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నాతవరం సికే న్యూస్ ప్రతినిధి :**ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా ప్రతి జనసైనికుడు అంకితభావంతో పనిచేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర అన్నారు. మంగళవారం నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మండల స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, పారిశుధ్య లోపాలు, విద్యుత్ సమస్యలు వంటి మౌలిక వసతుల అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం ద్వారా పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలని అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమై ఉండడమే పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని చెప్పారు.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు సరైన అవగాహన కల్పించాలని, ఆ పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, పార్టీ ప్రకటించే అభ్యర్థులను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు నరసింహారావు, నాయకులు గుడివాడ కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమణ, బొడ్డు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఐ కి శత వసంతాలు.



**మధురవాడ సికే న్యూస్ ప్రతినిధి :** తేది 1925 డిసెంబరు 26 వ తేదీన భారతదేశంలో ఏర్పడిన సి.పి.ఐ కి శత వసంతాలని, పేద, మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కారమే ధ్యేయంగా పార్టీ పనిచేస్తున్నదని, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యుడు మరుపిల్ల పైడిరాజు అన్నారు. మంగళవారం జీవీఎంసీ 5 వ వార్డు శివశక్తినగర్ లో సి.పి.ఐ పతాకాన్ని సీనియర్ పార్టీ సభ్యుడు బి.కేశవయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ అజరామరమైన కమ్యూనిజం శత వార్షికోత్సవాలు జరుపుకుంటున్నదని,1994 లో పెందుర్తి శాసనసభ్యుడుగా ఎన్నికైన సి.పి.ఐ నాయకుడు మానం ఆంజనేయులు కృషితో శివశక్తి నగర్ గా ఏర్పాటైన ఈప్రాతం పెద్ద గ్రామంగా దినదినం అభివృద్ధి చెందుతున్నదని, సమాజంలో పేద ప్రజలు జీవన స్థితిగతులు మెరుగు కోసం సి.పి.ఐ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. శుక్రవారం విశాఖ సరస్వతీ పార్కు నుండి జీ.వీ.ఎం.సీ గాంధీ విగ్రహం వరకు నిర్వహించే శత వార్షికోత్సవాలలో ప్రజా ప్రదర్శన జయప్రదం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.బేగం, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు జె.డి. నాయుడు, ఏరియా కార్యదర్శి వి. సత్యనారాయణ, బి.కేశవయ్య, ఎస్.కె సల్మా, పి. రమణ, ఎం.ఎస్. పాత్రుడు, పి.అన్నాజీ పలువురు పార్టీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా?... నిపుణులు ఏం చెబుతున్నారంటే...!

పది మందిలో ప్రత్యేకంగా కనిపించాలనే మనస్తత్వం ఉన్న వాళ్లు టాటూలు వేయించుకుంటారు. అయితే, టాటూలు వేయించుకోవడం సురక్షితమేనా అనే అంశం చాన్నాళ్లుగా చర్చనీయాంశంగా ఉంది. టాటూలు వేసేందుకు ఉపయోగించే సూదులు అపరిశుభ్రంగా ఉండడం, ఒకరికి వాడిన సూదులు మరొకరికి వాడడం వంటి కారణాలతో హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి వైరస్ లు వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, నిపుణులు ఏం చెబుతున్నారో ఓసారి చూద్దాం.

**టాటూ వేయించుకునే ముందు తీసుకోవలసిన జాగ్రత్తలు**

శరీరంపై టాటూ వేయించుకోవాలనుకునే ప్రదేశంలో వారం ముందు నుంచి మాయిశ్చరైజర్ రాయడం ప్రారంభించాలి.
చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి తగినంత నీరు త్రాగాలి.
టాటూ వేయించుకునే నాలుగు రోజుల ముందు వరకు ఆ ప్రాంతంలో వాక్సింగ్ లేదా ఎపిలేషన్ చేయకూడదు.
సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడుకోవాలి.
టాటూ వేయించుకునే 24 గంటల ముందు ఆల్కహాల్ లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించకూడదు.
అపాయింట్‌మెంట్‌కు ముందు బాగా తినాలి.

**టాటూ వేసిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు**

టాటూ వేసిన తర్వాత 10 రోజుల వరకు వ్యాయామం మరియు క్రీడలకు దూరంగా ఉండాలి. మూడు వారాల వరకు స్విమ్మింగ్, బీచ్‌లు, బాత్‌టబ్‌లు మరియు జాకుజీలను నివారించాలి. చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచుకోవాలి. టాటూ ఆర్టిస్ట్ ఇచ్చిన సూచనలను పాటించాలి.

**టాటూలు సురక్షితమేనా?**

సరైన పద్ధతిలో, తగిన జాగ్రత్తలతో టాటూలు వేయించుకుంటే సురక్షితమే. టాటూ వేసే స్టూడియో పరిశుభ్రంగా ఉండాలి. రంగుల్లో కొన్ని రంగులు అలెర్జీ కారకాలను కలిగి ఉంటాయి. కాబట్టి రంగు టాటూ వేయించుకునే ముందు జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు టాటూ వేయించుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.



**ఏ టాటూలు ఎక్కువగా నొప్పి కలిగిస్తాయి?**

వేళ్ళపై, అరచేతుల్లో, పాదాలపై, మోకాళ్ళపై, మోచేతులపై, వెన్నెముకపై మరియు నడుముపై వేసే టాటూలు ఎక్కువగా నొప్పిని కలిగిస్తాయి. ముంజేతులు మరియు పక్కటెముకలపై వేసే టాటూలు తక్కువ నొప్పిని కలిగిస్తాయి.

**టాటూలు వెలిసిపోకుండా ఎలా నివారించాలి?**

కాలక్రమేణా టాటూ సిరా విచ్ఛిన్నమవుతుంది. టాటూలు వాటి సంతృప్తతను మరియు స్పష్టతను కోల్పోతాయి. సూర్యరశ్మి, సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం, టాటూ వేసే ప్రదేశం మరియు పరిమాణం వంటి అంశాలు కూడా టాటూ వెలిసిపోవడానికి కారణమవుతాయి. టాటూ వేసిన తర్వాత సన్‌స్క్రీన్ రాసుకోవడం వల్ల రంగు మారకుండా కాపాడుకోవచ్చు. కీళ్ళు మరియు చర్మపు ముడతలు దగ్గర చిన్న టాటూలు వేయించుకోకపోవడం మంచిది.

**ప్రస్తుతం ఏ టాటూలు ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్నాయి?**

యువత సాధారణంగా సన్నని గీతలతో ఉండే పాతకాలపు టాటూలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. సైబర్ సిగిల్స్ కూడా ప్రస్తుతం చాలా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుత ట్రెండ్ ఏమిటంటే టాటూలను ప్రదర్శన కోసం కాకుండా సొంత సంతృప్తి కోసం వేయించుకుంటున్నారు.

# పిల్లలు ఇలా ప్రవర్తిస్తుంటే... అర్థం ఏమిటో తెలుసా?

**ప్రతి ఇంట్లో పిల్లలు అల్లరి చేయడం సాధారణమే...**
**పిల్లల అల్లరిని నియంత్రించడానికి తల్లిదండ్రులు కోప్పడటమూ తెలిసిందే...**
**కొందరు తల్లిదండ్రుల తీరును బట్టి పిల్లలు ఎలా ప్రవర్తిస్తారనేది తేల్చి చెబుతున్న మానసిక నిపుణులు**



పిల్లలు అన్నాక అల్లరి చేయడం మామూలే. చాలా మంది తల్లిదండ్రులు పిల్లల అల్లరిని కట్టడి చేయడానికి ఏదో రకంగా ప్రయత్నాలు చేస్తుంటారు. కొందరైతే మరీ తిట్టడం, కొట్టడం వరకు వెళుతుంటారు. అయితే, ఇలా తిట్టడం, కొట్టడం వల్ల పిల్లల ప్రవర్తనలో కొన్ని రకాల మార్పులు వస్తాయని పిల్లల మానసిక నిపుణులు చెబుతున్నారు. అత్యంత కఠినం (స్ట్రిక్ట్)గా వ్యవహరించే వారి పిల్లల్లో ప్రమాదకరమైన ప్రవర్తన అలవడుతుందని హెచ్చరిస్తున్నారు. పిల్లలపై తీవ్ర ఒత్తిడి, కఠినంగా వ్యవహరించడం వల్ల ఈ కింది లక్షణాలు ఏర్పడుతాయని సూచిస్తున్నారు.

**పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య**

పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తూ ఉంటే... పిల్లల్లో మూడ్ స్వింగ్స్ సమస్య తలెత్తుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్వేగాలను నియంత్రణలో ఉంచుకోలేకపోతారని... ఉన్నట్టుండి కోపగించుకోవడం, గట్టిగా అరవడం వంటి లక్షణాలు పెరిగిపోతాయని స్పష్టం చేస్తున్నారు.

**అన్నీ దాచిపెట్టే అలవాటు**

తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరిస్తే... వారికి భయపడి అన్ని విషయాలను దాచిపెట్టే అలవాటు పెంచుకుంటారని నిపుణులు చెబుతున్నారు. మంచి అయినా, చెడు అయినా ఓపెన్ గా చెప్పడానికి ఇష్టపడని వ్యక్తులుగా మారతారని స్పష్టం చేస్తున్నారు.

**ఎదురుతిరిగే మనస్తత్వం**

పిల్లలపై తీవ్రంగా ఒత్తిడి పెడితే, రూల్స్ పెడుతూ ఉంటే... ఎదురుతిరగడం, ఎదురు ప్రశ్నించడం మొదలవుతుందని నిపుణులు తేల్చి చెబుతున్నారు. తమ జీవితంపై పెత్తనం ఏమిటనే స్థాయికి ఇది చేరవచ్చని హెచ్చరిస్తున్నారు.

**ఆత్మవిశ్వాసం లేమి...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం లోపిస్తుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అందువల్ల పిల్లలను తరచూ తిట్టడం, చెప్పినట్టు వినడం లేదని, ఆశించినట్టుగా చదవడం లేదని అతిగా ఒత్తిడి చేయడం మంచిది కాదని స్పష్టం చేస్తున్నారు.

**మానసికంగా ఆందోళన(యాంగ్జైటీ)కి లోనవడం...**

ఏదైనా చిన్న తప్పులు చేసినా తల్లిదండ్రులు కఠినంగా వ్యవహరించడం వల్ల పిల్లలు తీవ్ర మానసిక ఆందోళనకు (యాంగ్జైటీ)కి లోనవుతారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది దీర్ఘకాలంలో ప్రమాదకరంగా పరిణమిస్తుందని పేర్కొంటున్నారు.

**ఎవరితోనూ కలవలేకపోవడం...**

తల్లిదండ్రుల కఠిన ప్రవర్తన వల్ల పిల్లలు ఎవరితోనూ కలవక, ఒంటరితనాన్ని ఇష్టపడేవారిగా ద తయారవుతారని నిపుణులు చెబుతున్నారు. స్నేహితులనూ దూరం చేసుకుంటారని, భవిష్యత్తులో ఇంట్రావర్టులుగా మారతారని హెచ్చరిస్తున్నారు.

**ప్రోత్సాహం లేక వెనుకబడిపోవడం**

తరచూ ఇది చేయలేదు, అది చేయలేదు, సరిగా చదవడం లేదంటూ తీవ్రంగా ఒత్తిడి చేసే తల్లిదండ్రుల వల్ల పిల్లల్లో మోటివేషన్ లేకుండా పోతుందని నిపుణులు చెబుతున్నారు. పిల్లలకు ప్రోత్సాహం కరవై దేనిపైనా దృష్టిపెట్టక వెనుకబడిపోతుంటారని హెచ్చరిస్తున్నారు.

**కార్పొరేట్ సంస్థల్లో కొలువులు ఆశించే యువతలో ఎక్కువ మందికి తగిన విద్యార్హతలూ, నైపుణ్యాలూ ఉండటంతో నియామక పత్రాలు చేతికందుతున్నాయి. అయితే ఉద్యోగంలో చేరిన తర్వాత కొంత మందే ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారు. మిగిలినవారు ఉన్న స్థితి నుంచి ముందుకెళ్ల లేకపోవడానికి ప్రధాన కారణం 'అలిఖిత నాయకత్వ లక్షణాలను' అర్థం చేసుకోలేకపోవడమే. ఇవి పాఠ్య పుస్తకాల్లో ఉండవు. అధికారిక శిక్షణలోనూ నేర్పించరు. అనుభవం, నిశిత పరిశీలనల ద్వారా తెలుసుకోవాలి.**

# ఎవరూ చెప్పని విజయ రహస్యం



**మన్నించే లక్షణం**

జట్టుగా పనిచేస్తున్నప్పుడు కొన్ని సార్లు తప్పులు దొర్లడం సహజం. అందుకు బాధ్యులు దాన్ని సరిదిద్దుకున్న తర్వాత వారిని తప్పుచేసే ఉద్యోగి అనే ద ృష్టికోణంలో చూడకూడదు. పూర్తిగా విశ్వసించగలిగితే, ఆ ఉద్యోగి మరింత ఉత్సాహంతో పనిచేయడం వీలవుతుంది. పొరపాటును పదేపదే గుర్తుచేస్తే, అభద్రతా భావంతో రిస్క్ తీసుకోవడం మానేస్తారు. బ ృంద సారథి తనను మన్నించారని భావించినప్పుడు, ఆ ఉద్యోగి నైపుణ్యాలను పూర్తి స్థాయిలో వినియోగించగలుగుతారు.
ఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో రాధిక ట్రెయినీగా చేరింది. ఆమెకు కేటాయించిన ఒక ముఖ్యమైన ప్రాజెక్టులో జరిగిన చిన్న పొరపాటు కారణంగా క్లయింట్‌కు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లింది. టీమ్ లీడర్ రాధిక అనుసరించిన పని పద్ధతినీ, క్లయింట్‌కు ఆర్థిక నష్టం కలగడానికి దారితీసిన కారణాలనూ విశ్లేషించారు. ఆర్థిక నష్టానికి కారణమైన పని విధానాన్ని సరిదిద్దే ప్రణాళికను ఆమెకు అర్థమయ్యేలా వివరించి, క్లయింట్‌కు జరిగిన నష్టాన్ని జట్టు సమావేశాల్లో ప్రస్తావించకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ఆమె చేసిన తప్పు గురించి ఆలోచిస్తూ కుంగిపోకుండా మరింత బాధ్యతతో, జాగ్రత్తగా విధులు నిర్వర్తించింది. రాధిక పని విధానాన్ని పరిశీలించిన టీమ్ లీడర్ మరో రెండు నెలల తర్వాత మరింత కీలకమైన అంతర్గత ప్రాజెక్టుకు నాయకత్వం వహించే అవకాశం కల్పించారు. ఈ పరిణామం ఆమె సామర్థ్యంపై టీమ్ లీడర్‌కు ఉన్న విశ్వాసాన్ని నిరూపించింది. ఊహించని అవకాశం రావడంతో ఆమె అంకితభావంతో పనిచేసి, ఆ ప్రాజెక్టును విజయవంతం చేసింది.
నాయకుడి మన్నించే లక్షణంతో ఉద్యోగి ఆత్మవిశ్వాసం, సంస్థ పట్ల విధేయత మరింత పెరుగుతాయి.

**ప్రతిఫలం ఆశించని మద్దతు**

నిజమైన నాయకత్వమంటే టీమ్‌కు ఒక రక్షణ కవచంలా నిలవడమే. ఎదురు చూడని సందర్భాల్లో ఉద్యోగులకు మీరందించే మద్దతు ఎంతో విలువైంది. టీమ్ సభ్యులపై క్లయింట్ అసంతృప్తిగా ఉన్నా, సీనియర్ మేనేజ్‌మెంట్ నుంచి సమస్యలు ఎదురైనా.. బ ృందాన్ని రక్షించడానికి ప్రాధాన్యం ఇవ్వడం సమర్థ నాయకుడి లక్షణం. ఉద్యోగులకు మద్దతు ఇవ్వడం కర్తవ్యంగా భావించినవారే నాయకులు.
ఈ అలిఖిత నాయకత్వ లక్షణం ఉద్యోగుల్లో భద్రతా భావాన్నీ, సంస్థ పట్ల విధేయతనూ పెంచుతుంది.

**అన్నీ మీరే కావద్దు**

నిర?యాలు తీసుకోవడం నాయకత్వ లక్షణాల్లో ప్రధానమైన అంశం. అయితే వాటిని ఎవరు తీసుకోవాలని నిర?యించడం అంతకంటే విలువైంది. ప్రభావవంతమైన నాయకులు ప్రతి నిర?యం వెనకా వారే ఉండాలనుకోరు. సమస్యకు దగ్గరగా ఉన్నవారే సరైన పరిష్కారాన్ని సూచించగలరన్న సత్యాన్ని గుర్తించగలగడం సమర్థ నాయకుల లక్షణం. నిర?యం తీసుకోవాల్సి వచ్చినప్పుడు, 'నేను నిర?యం తీసుకునే వ్యక్తిని కాను, సరైన వ్యక్తి ఎవరో నిర?యించే వ్యక్తిని' అని భావించేవారు గొప్ప నాయకులవుతారు. ఫలితంగా బ ృందంలోని ప్రతి సభ్యుడిలోనూ యాజమాన్య భావన పెరుగుతుంది.
నాయకత్వ బాధ్యతను 'ఇతరులను శక్తిమంతం చేసే అవకాశంగా' చూడగలిగే లక్షణం ఉన్నవారు మంచి నాయకులుగా విజయం సాధించగలరు.
రాహుల్ ఒక ఐటీ సంస్థలో టీమ్ లీడర్. బ ృందంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే పరిష్కారం చూపేవాడు. మొదట్లో టీమ్ సభ్యులు అతడిని హీరోగా భావించేవారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపడంతో క్రమేణా సభ్యులు సొంత నిర?యాలు తీసుకొనే శక్తినీ, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయారు. సమస్యను అర్థం చేసుకున్న రాహుల్ బ ృందానికి నిర?యాధికారాన్ని అప్పగించి, వారిని అనుచరుల స్థాయి నుంచి భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దాడు.
కార్పొరేట్ సంస్థల్లో నేర్చుకోవలసిన పాఠాలు మీ ఉద్యోగ వివరణ పత్రం (జాబ్ డిస్క్రిప్షన్)లో ఉండవు. పై అధికారులూ, విజయవంతమైన సహోద్యోగులూ 'ఏం మాట్లాడుతున్నారు', 'ఎలా ప్రవర్తిస్తున్నారు' అన్న అంశాలను గమనించండి. ఈ లక్షణాలను అలవరచుకుంటే మీరు సమర్థ నాయకుడిగా ఎదగగలరు. సాంకేతిక నైపుణ్యాలు మిమ్మల్ని ఉద్యోగంలో నిలబెడితే, అలిఖిత నాయకత్వ లక్ష్యాలు కార్పొరేట్ ఉద్యోగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు సహకరిస్తాయి.

**వ్యూహాత్మక విశ్లేషణ**

ఎంబీఏ చదివి ఒక సంస్థలో ట్రెయినీగా చేరిన వినయ్ అక్కడ ఉద్యోగుల వలస పెద్ద సమస్యగా ఉందని టీమ్ మీటింగ్‌లో విన్నాడు. ఈ సమస్యను పరిష్కరించే దిశగా వ్యూహాత్మక పరిష్కార మార్గాలు అన్వేషించే ప్రయత్నంలో భాగంగా స్వఛ్ఛందంగా బాధ్యత తీసుకోవాలని సభ్యులకు టీమ్ లీడర్ అవకాశం ఇచ్చారు. సీనియర్స్ ఎవరూ ముందుకు రాకపోయినా, తాను పరిష్కరిస్తానని వినయ్ బాధ్యత తీసుకున్నాడు. ప్రతి ఉద్యోగితోనూ మాట్లాడి.. మెంటర్‌షిప్, తగిన శిక్షణ అందించాలని మేనేజ్‌మెంట్‌కు ప్రతిపాదించి ఆమోదింపచేశాడు. ఈ చర్యతో టీమ్‌లోని ప్రతి ఒక్కరి పనికీ గుర్తింపు వచ్చి సంస్థలో ఉద్యోగుల వలసలు తగ్గి, ఉత్పాదకత పెరిగింది.
ఉద్యోగులను భవిష్యత్తు నాయకులుగా తీర్చిదిద్దే కార్యక్రమాలు చేపడితే వారు అంకిత భావంతో పనిచేసేలా చేయవచ్చని వినయ్ నిరూపించాడు. అతడిలో ఉన్న నాయకత్వ లక్షణాలను గుర్తించిన యాజమాన్యం టీమ్ లీడర్‌గా పదోన్నతి కల్పించింది.

3రోసెస్ స్టార్ రాశి సింగ్ అద్భుతమైన దుస్తులతో అభిమానులను ఆశ్చర్యపరిచింది




# శంకర్, అయాన్ ముంచేశారు.. ఇప్పుడు ఆశలన్నీ వాళ్ళిద్దరి పైనే!

RRR సినిమాతో మన టాలీవుడ్ హీరోల రేంజ్ ఏ లెవెల్లో పెరిగిందో తెలిసిందే. ఎన్టీఆర్, రామ్ చరణ్ లకు గ్లోబల్ స్థాయిలో గుర్తింపు వచ్చింది. దీంతో వీరి నుంచి వచ్చే తర్వాతి సినిమాలపై అంచనాలు పీక్స్ లో ఉండటం సహజం. 2024లో ఎన్టీఆర్ 'దేవర'తో పర్లేదు అనిపించుకున్నా, చరణ్ మాత్రం గ్యాప్ తీసుకున్నారు. ఇక 2025లో వీరిద్దరూ బాక్సాఫీస్ ను షేక్ చేస్తారని, పాన్ ఇండియా లెవెల్ లో రికార్డులు బద్దలు కొడతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్మారు. కానీ సీన్ కట్ చేస్తే, ఫలితం మాత్రం పూర్తి రివర్స్ అయ్యింది.

రామ్ చరణ్ ఎన్నో ఏళ్లుగా వెయిట్ చేసి, ఇండియన్ సినిమా లెజెండ్ శంకర్ ను నమ్మి 'గేమ్ చేంజర్' చేశారు. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన ఈ సినిమా ఆడియెన్స్ ను తీవ్రంగా నిరాశపరిచింది. శంకర్ మార్క్ మ్యాజిక్ మిస్ అవ్వడం, కథలో పట్టు లేకపోవడంతో సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. మేకర్స్ కు భారీ నష్టాలు రావడమే కాకుండా, చరణ్ కెరీర్ లోని కీలకమైన సమయం ఈ ప్రాజెక్ట్ వల్ల వృధా అయ్యిందనే విమర్శలు వచ్చాయి.ఇక ఎన్టీఆర్ విషయానికి వస్తే, బాలీవుడ్ మీద పట్టు కోసం అక్కడి స్టార్ డైరెక్టర్ అయాన్ ముఖర్జీని నమ్మి 'వార్ 2'లో అడుగుపెట్టారు. హృతిక్ రోషన్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడం పెద్ద అడ్వాంటేజ్ అవుతుందనుకున్నారు. కానీ ఆగస్టులో రిలీజ్ అయిన ఈ స్పై యాక్షనర్ అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. కంటెంట్ వీక్ గా ఉండటంతో, ఇలాంటి బాలీవుడ్ సినిమాను ఎంచుకున్నందుకు ఎన్టీఆర్ సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా ఫేస్ చేయాల్సి వచ్చింది.

దీన్ని బట్టి అర్థమవుతున్న విషయం ఏంటంటే.. 2025లో మన హీరోలిద్దరూ బ్రాండ్ నేమ్స్ ను నమ్మి మోసపోయారు. శంకర్, అయాన్ ముఖర్జీ లాంటి పెద్ద డైరెక్టర్లు తమను పాన్ ఇండియా లెవెల్ లో నిలబెడతారని ఆశపడ్డారు. కానీ ఆ దర్శకులు మన హీరోల మాస్ ఇమేజ్ ను, ఆడియెన్స్ పల్స్ ను పట్టుకోవడంలో ఫెయిల్ అయ్యారు. ఫలితంగా 2025 సంవత్సరం %===% స్టార్స్ కు ఒక పీడకలగా మిగిలిపోయింది. కానీ ఇప్పుడు 2026పై కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. ఎందుకంటే ఈసారి మన హీరోలు పరాయి దర్శకులను కాకుండా, మన నేటివిటీ తెలిసిన లోకల్ టాలెంట్ ను నమ్ముకున్నారు. రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' అనే రూరల్ స్పోర్ట్స్ డ్రామా చేస్తున్నారు. ఉప్పెనతో తన సత్తా ఏంటో చూపించిన బుచ్చిబాబు, చరణ్ ను చాలా కొత్తగా ప్రెజెంట్ చేస్తారని టాక్. ఇది 2026 సమ్మర్ లో రాబోతోంది. మరోవైపు ఎన్టీఆర్ కూడా తప్పు తెలుసుకుని మాస్ పల్స్ తెలిసిన ప్రశాంత్ నీల్ తో వస్తున్నాడు. వీరి కాంబోలో వస్తున్న 'డ్రాగన్' షూటింగ్ ఇప్పటికే మొదలైంది. నీల్ ఎలివేషన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సో, 2025లో స్టార్ డైరెక్టర్లు చేసిన డ్యామేజ్ ను, 2026లో మన యంగ్ డైరెక్టర్లు రిపేర్ చేస్తారని, అసలైన మాస్ జాతర చూపిస్తారని ఫ్యాన్స్ వెయిట్ చేస్తున్నారు.



# 40ల్లో కూడా 20లా.. పట్టుచీరలో కట్టిపడేస్తున్న అనసూయ!

బుల్లితెర ఇండస్ట్రీలో గ్లామర్ క్వీన్ గా పేరు సొంతం చేసుకున్న అనసూయ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన వాక్చాతుర్యంతో.. తన అందంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. న్యూస్ రీడర్ గా తన కెరీర్ ను ఆరంభించిన ఈమె.. చదువుకునే రోజుల్లోనే ఎన్టీఆర్ హీరోగా నటించిన నాగ సినిమాలో లా స్టూడెంట్ గా సునీల్ వెనకాల ఒక చిన్న పాత్రలో కనిపించింది. అయితే ఇవేవీ కూడా ఆమెకు గుర్తింపును అందించలేదు. కానీ ఎప్పుడైతే ప్రముఖ ఎంటర్టైన్మెంట్ షో జబర్దస్త్ లోకి యాంకర్ గా అడుగుపెట్టిందో ఒక్కసారిగా భారీ పాపులారిటీ అందుకుంది.

దాదాపు 9 సంవత్సరాల పాటు తన యాంకరింగ్ తో షోకి ఊహించని టిఆర్పి రేటింగ్ ని కూడా అందించింది అనడంలో సందేహం లేదు. అంతేకాదు బుల్లితెరకు యాంకరింగ్ లో గ్లామర్ అనే సరికొత్త హంగులను తీర్చిదిద్దింది కూడా అనసూయ అని చెప్పవచ్చు. అలా అందరి దృష్టిని ఆకట్టుకొని అందరిలో అటెన్షన్ క్రియేట్ చేసిన ఈమె ఒక్క యాంకరింగ్ లోనే కాదు నటనలో కూడా సత్తా చాటింది. సుకుమార్ – రామ్ చరణ్ కాంబినేషన్లో వచ్చిన రంగస్థలం సినిమాలో రంగమ్మత్త పాత్రతో నటిగా భారీ పాపులారిటీ అందుకున్న అనసూయ.. ఆ తర్వాత పుష్ప సినిమాలో దాక్షాయని పాత్ర పోషించి విలన్ గా అదరగొట్టేసింది. అంతేకాదు రజాకార్ వంటి చిత్రాలతో నటనలో విశ్వరూపం చూపించిన ఈమె.. లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అబ్బురపరిచింది.

అలా నటన రంగంలో కూడా సత్తా చాటిన అనసూయ ప్రస్తుతం పలు డాన్స్ షోలలో జడ్జిగా కూడా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇక నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ ఫోటోలతోనే కాదు సాంప్రదాయంగా కూడా కనిపించి అలరించే అనసూయ తాజాగా మరోసారి అభిమానుల దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ పట్టుచీరలో కనిపించి సాంప్రదాయానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది అని చెప్పవచ్చు. ఇన్స్టాగ్రామ్ వేదికగా అనసూయ షేర్ చేసిన ఫోటోలలో రెడ్ కలర్ పట్టుచీర కట్టుకున్న ఈమె.. దీనికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ బ్లౌజ్ ధరించింది. చంద్రాకారపు చెవి దిద్దులు ధరించి, అందమైన హెయిర్ స్టైల్ తో తన మేకోవర్ను ఫుల్ ఫిల్ చేసింది.

40 సంవత్సరాల వయసులో కూడా 20 సంవత్సరాలు అమ్మాయిలా తన అందంతో మెస్మరైజ్ చేస్తోంది అనసూయ. ఇక ప్రస్తుతం అనసూయకు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అనసూయ వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే భరద్వాజ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. ఇద్దరు మగ పిల్లలకు జన్మనిచ్చింది. అయితే కూతురు లేదనే బాధ ఇప్పటికీ ఎప్పటికీ ఉంటుందని వెల్లడించిన విషయం తెలిసిందే. ఫ్యామిలీతో కలిసి వెకేషన్ ఎంజాయ్ చేస్తూ అందుకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది అనసూయ. మొత్తానికి అయితే అనసూయ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

